# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 334, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శనివారం - 15 - ఫిబ్రవరి - 2025


## ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారు..

# 15 మంది ఎమ్మెల్యేలతో జాబితా సిద్ధం..!

### ఈ నెల 19 లేదా 20న ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం

ముఖ్యమంత్రి అభ్యర్థిత్వంపై కొనసాగుతున్న ఉత్కంఠ

సోమ, మంగళ వారాల్లో సమావేశం కానున్న బీజేపీ శాసనసభా పక్షం

ఈ భేటీలో కొత్త ముఖ్యమంత్రిపై స్పష్టత




న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం ఈ నెల 19 లేదా 20 తేదీల్లో ఉంటుందని భారతీయ జనతా పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు గత వారం విడుదలైన విషయం విదితమే. బీజేపీ గెలిచినా, ముఖ్యమంత్రి ఎవరనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఫ్రాన్స్, అమెరికా పర్యటన ముగించుకొని ప్రధానమంత్రి నరేంద్రమోదీ భారత్‌కు బయలుదేరారు. మిగతా..2లో

## నా సొంత చెల్లిగా భావిస్తున్నా... యాసిడ్ బాధితురాలి తండ్రికి మంత్రి లోకేశ్ ఫోన్



- ప్రేమ పేరుతో యువతికి వేధింపులు
- యువతిపై దాడి చేసి అత్యాచారానికి పాల్పడిన యువకుడు
- తలపై కత్తితో పొడిచి, నోట్ల యాసిడ్ పోసి... అత్యాచారం
- చికిత్స పొందుతున్న బాధితురాలు

## సెక్రటేరియట్‌లో ఊడిన పెచ్చులు.. మంత్రి కోమటిరెడ్డి కీలక వ్యాఖ్యలు



- ప్రభుత్వానికి రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్) లాంటి ప్రధానమైన పనులు చాలా ఉన్నాయి
- రెయిలింగ్ ఊడిన ఘటనపై విచారణ చేయాలి
- కొత్తగా నిర్మించిన తెలంగాణ సచివాలయం పీఓపీ కూలడం చర్చనీయాంశంగా మారింది

హైదరాబాద్: తెలంగాణ సెక్రటేరియట్‌లోసీఎం చాంబర్ పక్కన పెచ్చులు ఊడిన ఘటనపై రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు.

## యూపీఎస్సీ ఇండియన్ ఎకనామిక్ సర్వీస్ 2025 నోటిఫికేషన్.. ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం



న్యూఢిల్లీ : యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఇండియన్ ఎకనామిక్ సర్వీస్ , ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్ ఎగ్జామినేషన్ 2025 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో మార్చి 4, 2025వ తేదీ సాయంత్రం 6 గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలి. ఈ ఏడాదికి ఇండియన్ ఎకనామిక్ సర్వీస్ లో 12 పోస్టులు, ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్ లో 35 పోస్టులు.. మొత్తం 47 పోస్టులను యూపీఎస్సీ భర్తీ చేయనుంది.

## తలపై కత్తితో పొడిచి.. నోట్లో యాసిడ్ పోసి..

# ఏపీలో యువతిపై అత్యాచారం



అన్నమయ్య జిల్లాలో ఘోరం

తన ప్రేమను కాదన్నదనే కోపంతో అఘాయిత్యం

ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్న బాధితురాలు

## టారిఫ్ ల విషయంలో తగ్గేదే లేదంటున్న ట్రంప్..

# భారత్ కు మినహాయింపేమీ లేదని వెల్లడి



మీరెంత వేస్తే మేమూ అంత వేస్తామని స్పష్టం చేసిన ట్రంప్

విదేశాల అధిక సుంకాలు

ఇక అమెరికాకు సమస్య కాదని వివరణ

మోదీతో భేటీకి ముందే ఉత్తర్వులపై సంతకం

## నీళ్ల కోసం మరో పోరాటానికి సిద్ధమవుదాం.. కేసీఆర్ ఆకాంక్షను నెరవేర్చుదాం : హరీశ్‌రావు



4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఆరాటపడిన కేసీఆర్ ఆకాంక్షను నెరవేర్చుదామని సంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకులకు, ప్రజలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పిలుపు

హైదరాబాద్ : నీళ్ల కోసం మరో పోరాటానికి సిద్ధమవుదాం.. 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఆరాటపడిన కేసీఆర్ ఆకాంక్షను నెరవేర్చుదామని సంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకులకు, ప్రజలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల మిగతా..2లో

# చట్టానికి, న్యాయానికి చోటు లేదు..

### తీవ్ర అధికార దుర్వినియోగంతో రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారురు

- మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విషయంలో కూటమి సర్కార్ వ్యవహరిస్తున్న తీరు అత్యంత అన్యాయంగా ఉంది
- తప్పుడు కేసు పెట్టించారంటూ సాక్షాత్తూ జడ్జి ముందు దళిత యువకుడు వాంగ్మూలం
- ప్రజల దృష్టిని మళ్లించడానికి మా పార్టీకి చెందిన నాయకులను, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని తప్పుడు కేసులు



: వల్లభనేని వంశీ అరెస్టు ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై టీడీపీ, వైసీపీ మధ్య వార్ జరుగుతోంది. వంశీ అక్రమాలు చేశాడంటూ టీడీపీ ఆరోపిస్తుంటే.. ఆయనకు మద్దతుగా నిలుస్తోంది వైసీపీ. తాజాగా ఇదే అంశంపై స్పందించారు వైఎస్ జగన్. చట్టానికి, న్యాయానికి చోటు లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు... సమన్వయకర్తలను నియమించిన పవన్ కల్యాణ్



- రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు
- పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను నియమించిన పవన్
- విజయవాడ సమన్వయకర్తగా అమ్మిశెట్టి వాసు

## వీహెచ్ కోసం పెద్ద పదవి : సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం




- క్యాబినెట్ హోదా ఉండే ఆ పదవిని వీహెచ్ కు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి
- వయసు రీత్యా ప్రత్యక్ష ఎన్నికల్లో తలపడలేకపోయిన ఆయన నామినేటెడ్ పదవిపై ఆశ పెట్టుకున్నారు
- కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం జాతీయ చైర్మన్ పదవిని కూడా వీహెచ్ కు ఇచ్చే ఆలోచనలో కాంగ్రెస్ అధిష్టానం ఉంది
- రాష్ట్రంలో బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని భావిస్తోంది

హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత, గాంధీ కుటుంబ విధేయుడు వీ.హన్మంతరావు (వీహెచ్) ఆశలు నెరవేరనున్నాయి. చాలా కాలంగా ఏదో నామినేటెడ్ పదవి కోసం ఎదురుచూస్తున్న వీహెచ్ కు అధిష్ఠానం బంపర్ ఆఫర్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. స్థానిక ఎన్నికల ముందు సీనియర్లకు పదవులు కేటాయించాలని హైకమాండ్ సూచించడంతో ముందుగా వీహెచ్ కు ప్రాధాన్యమివ్వాలని మిగతా..2లో

## ట్రంప్ తో భేటీలో అక్రమ వలసలపై మోదీ సంచలన వ్యాఖ్యలు



- చట్టవిరుద్ధంగా ప్రవేశించిన వారికి ఆ దేశంలో ఉండే హక్కు ఉండదన్న ప్రధాని
- అమెరికాలో అక్రమంగా ఉంటున్న భారతీయులను వెనక్కి తీసుకొస్తామని ప్రకటన
- అగ్రరాజ్యం అధ్యక్షుడితో భేటీ తర్వాత మీడియాతో మాట్లాడిన మోదీ

# యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ కోసం స్థలాలను గుర్తించాలి

### సమావేశంలో విద్యాశాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ

- ఆ పాఠశాలలకు స్థలాలను త్వరగా కేటాయించాలి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- అనుమతులకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని ఆదేశం
- అనువుగా లేనిచోట ప్రత్యామ్నాయం చూడాలన్న రేవంత్ రెడ్డి




అమరావతి : : అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించాలని ప్రభుత్వం సంకల్పించింది. వీటికి సంబంధించి నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.

## తలపై కత్తితో పొడిచి.. నోట్లో యాసిడ్ పోసి..

# ఏపీలో యువతిపై అత్యాచారం

అమరావతి : ప్రేమ పేరుతో తమ కూతురును ఓ యువకుడు వేధిస్తుండడంతో తల్లిదండ్రులు ఆమెకు పెళ్లి నిశ్చయం చేశారు. పెళ్లి చేసి పంపిస్తే కూతురు సంతోషంగా ఉంటుందని భావించారు. అయితే, ఆ యువకుడు పగతో తమ కూతురు జీవితాన్ని నాశనం చేస్తాడని ఊహించలేకపోయారు. ఏపీలోని అన్నమయ్య జిల్లా ప్యారంపల్లె గ్రామంలో ఓ యువతిపై ఘోరంగా అత్యాచారం జరిగింది. ప్రేమిస్తున్నానంటూ కొంతకాలంగా వేధిస్తున్న యువకుడే ఈ దారుణానికి పాల్పడ్డాడు. అత్యంత పాశవికంగా బాధితురాలి నోట్లో యాసిడ్ పోసి, తలపై కత్తితో పొడిచాడు. బాధతో అరుస్తున్నా కనికరించకుండా దారుణంగా అత్యాచారం చేసి పారిపోయాడు. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదుతో దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు.. నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.పోలీసులు, బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం.. గుర్రంకొండ మండలంలోని ప్యారంపల్లె గ్రామానికి చెందిన యువతిని అమ్మచెరువు మిట్టకు చెందిన గణేష్ వేధింపులకు గురిచేశాడు. ప్రేమిస్తున్నాననంటూ వెంటపడుతుండేవాడు. ఈ విషయాన్ని ఆ యువతి తన తల్లిదండ్రులకు చెప్పింది. పెళ్లీడుకు వచ్చిన కూతురు అభాసుపాలవుతుందనే భయంతో తల్లిదండ్రులు ఆమెకు సంబంధం కుదిర్చి ఏప్రిల్ 29 న పెళ్లి నిశ్చయం చేశారు. ఈ విషయం తెలుసుకున్న గణేష్ ఆ యువతిపై కోపం పెంచుకున్నాడు. ఒంటరిగా వెళుతున్న సమయం చూసి యువతిపై దాడి చేశాడు. కత్తితో తలపై పొడిచి, నోట్లో యాసిడ్ పోశాడు. దారుణంగా అత్యాచారం చేసి పారిపోయాడు. యువతిని గమనించిన స్థానికులు ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించి బాధితురాలిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితురాలు చికిత్స పొందుతోంది. ఆమె పరిస్థితి విషమంగానే ఉందని వైద్యులు తెలిపారు.

## టారిఫ్ ల విషయంలో తగ్గేదే లేదంటున్న ట్రంప్..

# భారత్ కు మినహాయింపేమీ లేదని వెల్లడి

న్యూఢిల్లీ : అమెరికా ప్రజల ప్రయోజనాలే తనకు ముఖ్యమని ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ తేల్చిచెప్పారు. అమెరికాపై పన్నులు విధించే ఏ దేశమైనా సరే అంతే మొత్తంలో అమెరికా నుంచి టారిఫ్ లు ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. 'మీరు ఎంత విధిస్తే మేమూ అంతే విధిస్తాం.. ఇందులో ఎక్కువ తక్కువలకు చోటులేదు' అని చెప్పారు. ఈ విషయంలో తగ్గేదేలేదని, మిత్ర దేశమే అయినప్పటికీ భారత్ కు ఈ విషయంలో మినహాయింపు ఇవ్వలేమని అన్నారు. విదేశాల నుంచి తాము చాలా ఎక్కువ పన్నులు ఎదుర్కొంటున్నామని ట్రంప్ వివరించారు. తన మొదటి టర్మ్ లో ఈ విషయంపై ఆయా దేశాలతో సంప్రదింపులు జరిపినా ఎలాంటి రాయితీ పొందలేకపోయామని ట్రంప్ గుర్తుచేశారు. దీంతో పరస్పర పన్నులు విధించాలని నిర్ణయించినట్లు వివరించారు. ఇకపై అమెరికాకు విదేశాల అధిక సుంకాల బాధ తప్పుతుందని చెప్పారు. భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీకి కొన్ని గంటల ముందే ట్రంప్ ఈ రెసిప్రోకల్ టారిఫ్ ల ఫైలుపై సంతకం చేశారు. అమెరికా వస్తువులపై ఏ దేశమైనా ఎంత పన్ను విధిస్తుందో అంతే మొత్తంలో ఆయా దేశాలపై అమెరికా పన్ను విధిస్తుందని స్పష్టం చేశారు. అమెరికా ప్రజలకు సంబంధించినంత వరకు ఇది సరైన చర్యేనని సమర్థించుకున్నారు. యూరప్ దేశాలు, చైనా తమపై అత్యధిక పన్నులు విధిస్తున్నాయని ట్రంప్ చెప్పారు. చాలా విషయాల్లో అడ్వాంటేజ్ తీసుకొంటున్నాయని, దీనిపై అమెరికా ఏమాత్రం సంతృప్తిగా లేదని వివరించారు. తాను అధికారంలోకి రాకముందు చైనాపై అమెరికా ఎలాంటి పన్ను విధించేది కాదని, తన మొదటి టర్మ్ లో చైనాపై పది శాతం పన్ను విధించానని ట్రంప్ గుర్తుచేశారు.

## యూపీఎస్సీ ఇండియన్ ఎకనామిక్ సర్వీస్ 2025 నోటిఫికేషన్..

## ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం

మొదటి పేజి తరువాయి

ఎకనామిక్ సర్వీస్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తప్పనిసరిగా ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్, అప్లైడ్ ఎకనామిక్స్, బిజినెస్ ఎకనామిక్స్ లేదా ఎకనామెట్రిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే స్టాటిస్టికల్ సర్వీస్‌కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తప్పనిసరిగా స్టాటిస్టిక్స్, మ్యాథమెటికల్ స్టాటిస్టిక్స్/ అప్లైడ్ స్టాటిస్టిక్స్ విభాగంలో డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి ఆగస్టు 01, 2025 నాటికి తప్పనిసరిగా 21 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలి. ఈ అర్హతలున్నవారు ఎవరైనా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమయ్యాయి. దరఖాస్తు రుసుము కింద ప్రతి ఒక్కరూ రూ.200 చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళా అభ్యర్థులకు ఫీజు చెల్లింపుల నుంచి మినహాయింపు ఉంటుంది. ఇక తుది గడువు ముగిసిన 7 రోజుల్లోపు అంటే మార్చి 5 నుంచి 11, 2025వ తేదీ వరకు అప్లికేషన్ ఎడిట్ చేసుకోవడానికి అవకాశం ఇస్తారు. అలాగే దరఖాస్తులను ఉపసంహరించుకోవడానికి కూడా ఈ ఏడు రోజుల్లోనే అవకాశం ఉంటుంది. రాత పరీక్ష, ఇంటర్వ్యూ లేదా పర్సనాలిటీ టెస్ట్ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ప్రశ్నాపత్రం ఆబ్జెక్టివ్-టైప్ విధానంలో ఉంటుంది. ప్రతి తప్పు సమాధానికి నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. యూపీఎస్సీ-ఐఈఎస్/ ఐఎస్ఎస్ఈ 2025 పరీక్ష జూన్ 20, 2025వ తేదీన నిర్వహిస్తారు. ఇతర వివరాలు ఈ కింది అధికారిక నోటిఫికేషన్‌లో చెక్ చేసుకోవచ్చు.

## నా సొంత చెల్లిగా భావిస్తున్నా...

# యాసిడ్ బాధితురాలి తండ్రికి మంత్రి లోకేశ్ ఫోన్

అమరావతి : అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం ప్యారంపల్లెకు చెందిన యాసిడ్ బాధితురాలు తండ్రి జనార్ధన్ కు మంత్రి నారా లోకేశ్ ఫోన్ చేశారు. బాధితురాలి ఆరోగ్యంపై వాకబు చేశారు. ఆయనకు పూర్తి భరోసా ఇచ్చారు. "చెల్లి కోలుకోవడానికి అత్యంత మెరుగైన వైద్యం అందిస్తాం. ఆమెను నా సొంత చెల్లిగా భావించి అండగా నిలుస్తా. యాసిడ్ దాడి ఘటన నన్ను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. దాడిచేసిన ఉన్మాదిని కఠినంగా శిక్షిస్తాం, అలాంటి సైకోలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం. అధైర్య పడొద్దు, మీ వెంట నేనున్నాను" అంటూ మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. అక్కడే ఉన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ తో కూడా మాట్లాడిన లోకేశ్... బాధితురాలు కోలుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆమె వైద్యానికి సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించాల్సిందిగా సూచించారు.

## ట్రంప్ తో భేటీలో అక్రమ వలసలపై

# మోదీ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : అక్రమ వలసలు ప్రపంచంలోని ఏ దేశానికైనా సమస్యేనని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఎవరైనా సరే ఓ దేశంలోకి అక్రమంగా ప్రవేశించి, అక్కడే సెటిలవుతామని అంటే కుదరదని స్పష్టం చేశారు. చట్టవిరుద్ధంగా అడుగుపెట్టిన వారికి ఆ దేశంలో ఉండే హక్కు ఉండదని తేల్చిచెప్పారు. ఇది ప్రపంచంలోని ఏ దేశానికైనా వర్తిస్తుందని పేర్కొన్నారు. అమెరికాలోకి అక్రమ వలసలపై మాట్లాడుతూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. అగ్రరాజ్యంలో అక్రమంగా ఉంటున్న భారతీయులను వెనక్కి తీసుకొస్తామని, ఈ విషయంలో ప్రెసిడెంట్ ట్రంప్ కు సహకరిస్తామని చెప్పారు. అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించిన భారతీయుల్లో చాలామంది హ్యూమన్ ట్రాఫికింగ్ బారిన పడ్డవారేనని మోదీ చెప్పారు. కొంతమంది స్వార్థపరులు ఉద్యోగాలు, డాలర్ల ఆశజూపి అమాయకులను మోసం చేస్తున్నారని చెప్పారు. వారి మాయమాటలు నమ్మి అడ్డదారుల్లో యువత, పేదరికంతో బాధపడుతున్న వారు అక్రమ వలసదారులుగా మారుతున్నారని వివరించారు. ఏం జరుగుతోందో, ఏంచేస్తున్నామో తెలియకుండానే వారు ఈ అక్రమ రవాణా కూపంలోకి అడుగుపెడుతున్నారని తెలిపారు. ఈ దారుణాలను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా భారత్ ప్రయత్నిస్తుందని, దీనికి ట్రంప్ సహకారం అందిస్తారని ఆశిస్తున్నట్లు మోదీ తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు... సమన్వయకర్తలను

# నియమించిన పవన్ కల్యాణ్






ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ఉభయగోదావరి, ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాలకు సంబంధించి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్నాయి. నామినేషన్ల ఉపసంహరణకు గడువు కూడా ముగిసింది. ఈనెల 27న పోలింగ్ జరగనుంది. మార్చి 3వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి. ఈ క్రమంలో కూటమి పార్టీలు ఎన్నికలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాయి. ఎన్నికలకు ముందు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను నియమించారు.

**పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా జనసేన సమన్వయర్తలు వీరే:**

రాజమండ్రి - యర్నాగుల శ్రీనివాసరావు,,కాకినాడ - తుమ్మల రామస్వామి,అమలాపురం - బండారు శ్రీనివాసరావు,నరసాపురం - చన్నమల్ల చంద్రశేఖర్,ఏలూరు - రెడ్డి అప్పలనాయుడు,మచిలీపట్నం - బండి రామకృష్ణ,విజయవాడ - అమ్మిశెట్టి వాసు,గుంటూరు - నయబ్ కమల్,నరసరావుపేట - వడ్రాణం మార్కండేయ బాబు

# యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ కోసం స్థలాలను గుర్తించాలి

మొదటి పేజి తరువాయి



సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ ఉన్నతాధికారులతో.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు సంబంధించి.. అవసరమైన స్థలాల సేకరణ, ఇతర పనుల పురోగతిని ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు పనులు వేగంగా చేయాలి.. నియోజకవర్గాల్లో స్థలాల కేటాయింపు ప్రక్రియ పూర్తయిన చోట.. అనుమతులు, ఇతర పనులను వేగంగా చేయాలని సీఎం ఆదేశించారు. ప్రతిపాదిత స్థలాలు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు అనువుగా ఉన్నాయో లేదో ముందుగా పరిశీలించాలని సూచించారు. అనువైన స్థలం లేని చోట ప్రత్యామ్నాయ స్థలాన్ని సేకరించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.వారంలో నివేదిక ఇవ్వాలి.. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల కోసం జిల్లా కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని.. త్వరగా స్థలాలను గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీనిపై వారం రోజుల్లో నివేదిక అందించాలని స్పష్టం చేశారు. ఇప్పటికే స్థల సేకరణ జరిగిన నియోజకవర్గాల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలు పెట్టాలన్నారు. రెండేళ్లలో 105 నియోజకవర్గాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలతో వంద శాతం పనులు పూర్తికావాలని స్పష్టం చేశారు. ఇవీ స్కూల్స్ లక్ష్యాలు.. విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లక్ష్యం. పోటీ ప్రపంచంలో రాణించేలా విద్యార్థులను తీర్చిదిద్దనున్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు అందించనున్నారు. అత్యాధునిక వసతులు కలిగిన విశాలమైన క్యాంపస్‌లు నిర్మించనున్నారు. ఈ స్కూల్స్‌లో 4వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు బోధన ఉండనుంది. 26 నియోజకవర్గాల్లో.. మొదటి దశలో 26 నియోజకవర్గాల్లో పాఠశాలల నిర్మాణాన్ని ప్రారంభించారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు వీటిల్లో ప్రాధాన్యత ఇవ్వనున్నారు. విద్యార్థుల వ్యక్తిగత అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. నిధులు ఇచ్చేందుకు సిద్ధం.. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయ అభివృద్ధికి అవసరమైన నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఈ విశ్వవిద్యాలయంలో భవిష్యత్తు అవసరాలకు తగినట్టుగా.. పూర్తి స్థాయి ప్రమాణాలతో సరైన మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

# ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారు.. 15 మంది ఎమ్మెల్యేలతో జాబితా సిద్ధం..!

మొదటి పేజి తరువాయి



ఈ క్రమంలో సోమ, మంగళవారాల్లో బీజేపీ శాసనసభా పక్ష నేతలు సమావేశం కానున్నారని తెలుస్తోంది. ఈ భేటీకి ప్రధాని మోదీ, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు కీలక నేతలు హాజరు కానున్నారు. ఈ సమావేశం అనంతరం నూతన ముఖ్యమంత్రి ఎవరనే దానిపై స్పష్టత రానుంది. 27 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ దేశ రాజధాని ఢిల్లీలో బీజేపీ అత్యధిక సీట్లు గెలిచి అధికారాన్ని కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. 70 అసెంబ్లీ స్థానాలకు గానూ ఇటీవలే జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఏకంగా 48 స్థానాల్లో గెలిచింది. ఇక ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం 22 స్థానాలతోనే సరిపెట్టుకుంది. ఈ నేపథ్యంలో హస్తినలో ప్రభుత్వ ఏర్పాటుకు కమలం పార్టీ సిద్ధమవుతోంది. ఇందుకు సంబంధించిన సన్నాహకాలు కూడా మొదలు పెట్టింది. అయితే, సీఎం అభ్యర్థి ఎవరన్నదానిపై మాత్రం ఇప్పటి వరకూ క్లారిటీ లేదు. రేసులో పలువురు ముఖ్య నేతల పేర్లు వినిస్తున్నాయి. ఈ క్రమంలో ఢిల్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీ హైకమాండ్ ముహూర్తం పెట్టినట్లు తెలిసింది. ఇందుకోసం 48 మందిలో 15 మంది ఎమ్మెల్యేలతో కూడిన జాబితా సిద్ధం చేసినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. వీరిలో తొమ్మిది మందిని షార్ట్ లిస్ట్ చేసి.. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, స్పీకర్‌ను ఖరారు చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. ఈ పర్యటన ముగించుకొని ఇవాళ రాత్రికి లేదా రేపు ఉదయానికి ఢిల్లీ చేరుకునే అవకాశం ఉంది. మోదీ ఢిల్లీ వచ్చిన వెంటనే ప్రధానితో అమిత్ షా, జేపీ నడ్డా సహా బీజేపీ ముఖ్య నేతలు భేటీ కానున్నట్లు సమాచారం. మోదీతో చర్చలు జరిపి ఓ అంచనాకు రానున్నట్లు తెలిసింది. ఇక ఈ నెల 17, 18 తేదీల్లో శాసనసభ పక్ష సమావేశం ఏర్పాటు చేసి సీఎం అభ్యర్థిని ఎన్నుకోనున్నారు. 19, 20 తేదీల్లో సీఎం ప్రమాణ స్వీకారం ఉంటుందని ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది.

సీఎం రేసులో పర్వేశ్ వర్మ ముందంజ..!

కమలం పార్టీ అధికారికంగా సీఎం పేరు ప్రకటించనప్పటికీ, ఈ రేసులో ముందంజలో ఉన్న పలువురి పేర్లు ఇప్పటికే రాజకీయ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. అందులో ఆప్ చీఫ్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేశ్ వర్మ ముందంజలో ఉన్నారు. పర్వేశ్ వర్మ: ఈయన ఢిల్లీ మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు. అత్యంత ప్రతిష్టాత్మకమైన న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో మాజీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌పై వర్మ గెలుపొందడం విశేషం. ఇది ఆయనకు కలిసొచ్చే అంశం.

రమేశ్ బిధూరి: ఈయన మాజీ ఎంపీ. గుజ్జర్ సామాజికవర్గానికి చెందిన ముఖ్య నాయకుడు. ఢిల్లీ సీఎం ఆతిశీపై పోటీ చేశారు. రమేశ్ ఢిల్లీ బీజేపీలో కీలక నాయకుడిగా కొనసాగుతున్నారు.

బన్సూరి స్వరాజ్: విదేశీ వ్యవహారాల మాజీ మంత్రి, దివంగత సుష్మా స్వరాజ్ కుమార్తె బన్సూరి స్వరాజ్. న్యూఢిల్లీ నుంచి మొదటిసారి ఎంపీగా ఎన్నికయ్యారు. అతి తక్కువ కాలంలోనే ఢిల్లీ బీజేపీలో గుర్తింపు పొందారు.

స్మృతి ఇరానీ: ఒకప్పటి బీజేపీ ముఖ్య లీడర్లలో స్మృతి ఇరానీ ఒకరు. కానీ, గత లోక్‌సభ ఎన్నికల్లో ఓడిన తర్వాత ఆమె తెరమరుగయ్యారు. ఇప్పుడు సీఎం రేసులో ఆమె కూడా ఉన్నట్టు సమాచారం.

# చట్టానికి, న్యాయానికి చోటు లేదు..

మొదటి పేజి తరువాయి

వైఎస్ జగన్ రాష్ట్రంలో చట్టానికి, న్యాయానికి చోటు లేకుండా పోయిందని.. వైసీపీ చీఫ్ జగన్ వ్యాఖ్యానించారు. తీవ్ర అధికార దుర్వినియోగంతో రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. అక్రమ అరెస్టులు చేస్తూ.. అసలు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విషయంలో కూటమి సర్కార్ వ్యవహరిస్తున్న తీరు అత్యంత అన్యాయంగా ఉందని ట్వీట్ చేశారు. తప్పులను తట్టుకోలేక.. 'గన్నవరం కేసులో తనపై టీడీపీ వారు ఒత్తిడి తెచ్చి.. తప్పుడు కేసు పెట్టించారంటూ సాక్షాత్తూ జడ్జి ముందు దళిత యువకుడు వాంగ్మూలం ఇచ్చాడు. అధికార పార్టీ కుట్రను బట్టబయలు చేస్తే.. తమ బండారం బయటపడిందని, తమ తప్పులు బయటకు వస్తున్నాయని తట్టుకోలేక.. దాన్నికూడా మార్చేయడానికి చంద్రబాబు దుర్మార్గాలు చేస్తున్నారు' చేస్తున్నారని జగన్ ఆరోపించారు. ఎంతవరకు కరెక్టు.. 'సత్యానికి కట్టుబడి నిజాలు చెప్పినందుకు దళిత యువకుడ్ని పోలీసులను పంపించి మరీ వేధించడం ఎంతవరకు కరెక్టు? వాంగ్మూలం ఇచ్చిన రోజే ఆ దళిత యువకుడి కుటుంబంపైకి పోలీసులు, టీడీపీ కార్యకర్తలు వెళ్లి వారిని బెదిరించి, భయపెట్టడం కరెక్టేనా? ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వమేనా? మీ కక్షలు తీర్చుకోవడానికి ఇన్నిరకాలుగా వ్యవస్థలను వాడుకుని దుర్మార్గాలు చేస్తారా?' అని జగన్ ప్రశ్నించారు. మీదే బాధ్యత.. 'సుప్రీంకోర్టు దృష్టిలో ఉన్న ఈ కేసులో.. వారి ఆదేశాలను అనుసరించి దిగువ కోర్టు క్షుణ్ణంగా కేసును విచారిస్తున్నాయి. పెట్టింది తప్పుడు కేసంటూ వాస్తవాలు బయటకు వస్తుంటే.. మొత్తం దర్యాప్తును, విచారణను, చివరకు జడ్జిని, న్యాయ ప్రక్రియను అపహాస్యం చేస్తున్నారు. అధికారముందనే అహంకారంతో మీరు చేస్తున్నది అరాచకం కాదా ఇది? అధికార దుర్వినియోగం కాదా? వంశీ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. వంశీ భద్రతకు ఎలాంటి సమస్య వచ్చినా ఈ ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుంది' అని జగన్ స్పష్టం చేశారు. బాధితులపైన కేసులా.. 'దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరిపై తప్పుడు కేసును తీవ్రంగా ఖండిస్తున్నాను. కళ్యాణ మండపం ప్రాంగణంలో అబ్బయ్య చౌదరి డ్రైవర్‌ను టీడీపీ ఎమ్మెల్యే బూతులు తిట్టారు. తిరిగి అబ్బయ్య చౌదరిపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడం దుర్మార్గం. టీడీపీ ఎమ్మెల్యే ఏం తిట్టారో ఆ వీడియోను కోట్లమంది ప్రజలు చూశారు. మరి ఎవరిపై చర్యలు తీసుకోవాలి? తప్పులు టీడీపీ వారు చేసి, వారిపై చర్య తీసుకోమని కోరితే.. పోలీసులు ఎదురు కేసులు పెట్టి అన్యాయంగా వ్యవహరిస్తున్నారు. అందులోనూ 307, అంటే హత్యాయత్నం కేసులు పెట్టడం ఏంటి? అందులోనూ బాధితులపైన. రాష్ట్రంలో దిగజారిన వ్యవస్థలకు ఈ ఘటన నిదర్శనం కాదా?' అని జగన్ నిలదీశారు. ప్రజల డైరీల్లో రికార్డు.. 'చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన సూపర్-6, సహా ఇచ్చిన 143 హామీలు నిలబెట్టుకోలేక.. ఒక్కదాన్నీ కూడా అమలు చేయక, అంతకుముందున్న పథకాలను సైతం రద్దుచేసి, ప్రజలను సంక్షోభంలోకి నెట్టారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి మా పార్టీకి చెందిన నాయకులను, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని తప్పుడు కేసులు, తప్పుడు సాక్షులతో అక్రమ అరెస్టులకు దిగుతున్నారు. మీ తప్పులను ప్రజలే తమ డైరీల్లో రికార్డు చేసుకుంటూనే ఉన్నారు. తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరిస్తున్నాం' అని జగన్ ట్వీట్ చేశారు.

## నీళ్ల కోసం మరో పోరాటానికి సిద్ధమవుదాం.. కేసీఆర్ ఆకాంక్షను నెరవేర్చుదాం : హరీశ్‌రావు

మొదటి పేజి తరువాయి

పథకాల పనులు ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో అనుసరించాల్సిన కార్యాచరణపై శుక్రవారం సంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకులతో కోకాపేట లోని తన నివాసంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, చింతా ప్రభాకర్, మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్, మాజీ జెడ్పీ చైర్మన్ జైపాల్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు త్వరలో చేసే పోరాటం గురించి ఈ సమావేశంలో చర్చించారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టు పనులను వెంటనే పూర్తి చేయాలనే డిమాండ్‌తో, ఆ ప్రాజెక్టుల నిర్దేశిత ఆయకట్టు ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు.

రెండేళ్ల క్రితం 2022 ఫిబ్రవరి 21న నారాయణ్ ఖేడ్‌లో అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అధికారంలోకి వచ్చి 14నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ పార్టీ ఆ ప్రాజెక్టుల వైపు తొంగి కూడా చూడలేదు. దీంతో సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్, ఆందోల్, సంగారెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గ ప్రజల సాగు నీరు కలగానే మారింది. దీంతో ప్రభుత్వంలో కదలిక తెచ్చి, ప్రాజెక్టులు పూర్తి చేయించి, దాదాపు 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంగమేశ్వర, బసవేశ్వర సాగునీటి ప్రాజెక్టులపై పోరాటానికి సిద్ధం అవుదామని పిలుపునిచ్చారు. ఆ దిశగా సంసిద్ధం కావాలని సూచించారు.

## సెక్రటేరియట్‌లో ఊడిన పెచ్చులు.. మంత్రి కోమటిరెడ్డి కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి



ఈ విషయంపై శుక్రవారం (ఫిబ్రవరి 14) కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. రెయిలింగ్ ఊడిన ఘటనపై విచారణ చేయాలని ఆర్అండ్‌బీ ప్రిన్సిపల్ సెక్రెటరీని ఆదేశించినట్లు తెలిపారు.విచారణ నివేదిక వచ్చాక అసలు విషయం ఏంటనేది తెలియజేస్తాం.ప్రభుత్వానికి రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్) లాంటి ప్రధానమైన పనులు చాలా ఉన్నాయి.పెచ్చులు ఊడటం చిన్న విషయం..ఆ అంశాన్ని అధికారులు చూసుకుంటారు'అని కోమటిరెడ్డి పేర్కొన్నారు.కాగా, ఇటీవల తెలంగాణ సచివాలయంలో పీవోపీ పార్టిషన్ స్వల్పంగా కూలింది. పెచ్చులు ఊడిపడ్డాయి. సీఎం ఛాంబర్ అంతస్తులో పెచ్చులు ఒక్కసారిగా ఊడిపడి కింద ఉన్న రామగుండం మార్కెట్ కమిటీ ఛైర్మన్ కారుపై పడ్డాయి. కారులో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. పెచ్చులు ఊడిపడడంతో ఉద్యోగులు ఆందోళన చెందారు. పీఓపీ పెచ్చులు ఊడి పడటంతో అధికారులు, భద్రతా సిబ్బంది అప్రమత్తం అయ్యారు. ఇటీవలే కొత్తగా నిర్మించిన తెలంగాణ సచివాలయం పీఓపీ కూలడం చర్చనీయాంశంగా మారింది. సచివాలయ నిర్మాణ లోపాలపై చర్చ జరుగుతోంది.

## వీహెచ్ కోసం పెద్ద పదవి : సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసైడ్ అయినట్లు చెబుతున్నారు. / తెలంగాణ కాంగ్రెస్ లో వీహెచ్ చాలా సీనియర్. పార్టీ అధిష్టానానికి వీర విధేయుడు. ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నా వీహెచ్ మాత్రం పార్టీని కంటికి రెప్పలా కాపాడుకుంటూనే వస్తున్నారు. ఇక వయసు రీత్యా ప్రత్యక్ష ఎన్నికల్లో తలపడలేకపోయిన ఆయన నామినేటెడ్ పదవిపై ఆశ పెట్టుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు దూరంగా ఉన్నా, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి ఉవ్విళ్లూరారు. అయితే ఆయనకు వయోభారం ఉండటంతో అధిష్టానం పక్కనపెట్టింది. అప్పట్లోనే నామినేటెడ్ పదవి ఇస్తామని హామీ ఇచ్చింది. ఆ తర్వాత ఆయనకు బీసీ కమిషన్ పదవి ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పగా, వీహెచ్ ఆ పదవికి నిరాకరించారు. బీసీ కమిషన్ అంటే రాజ్యాంగ పదవి అవుతుందని, ఆ పదవిలో రాజకీయాలకు దూరంగా ఉండాల్సివస్తుందన్న ఆలోచనతో వీహెచ్ వద్దనుకున్నారని చెబుతున్నారు. దీంతో ఆయనకు ఏ పదవి ఇవ్వాలన్నదానిపై కాంగ్రెస్ అధిష్ఠానం తర్జనభర్జన పడిందంటున్నారు. అయితే ఎట్టకేలకు వీహెచ్ పదవిపై కాంగ్రెస్ కు క్లారిటీ వచ్చింది. మరో రెండు నెలల్లో శాసనమండలి చైర్మన్ పదవి ఖాళీ అవుతోంది. క్యాబినెట్ హోదా ఉండే ఆ పదవిని వీహెచ్ కు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలో జరగబోయే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో వీహెచ్ ను ఎమ్మెల్సీ చేసి, అనంతరం శాసనమండలి చైర్మన్ చేయాలని సీఎం ఆలోచనగా చెబుతున్నారు. దీనికి వీహెచ్ కూడా సంసిద్ధత వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు. ఈ పదవితోపాటు పార్టీలోనూ వీహెచ్ కు తగిన గౌరవం ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం జాతీయ చైర్మన్ పదవిని కూడా వీహెచ్ కు ఇచ్చే ఆలోచనలో కాంగ్రెస్ అధిష్టానం ఉందంటున్నారు. కులగణనపై కాంగ్రెస్ హైకమాండ్ ఎక్కువ ఫోకస్ చేస్తోంది. బీసీ రిజర్వేషన్లు పెంచాలనే విషయమై ఆ పార్టీ విధానంగా చెబుతున్నారు. అయితే కేంద్రంలో అధికారం లేకపోవడంతో కాంగ్రెస్ ఆలోచనకు కార్యరూపం దాల్చడంలేదు. జనాభాలో ఎక్కువగా ఉన్న బీసీలకు రాజకీయ ప్రాధాన్యం పెరగాలని ఆశిస్తున్న కాంగ్రెస్ పార్టీ పరంగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. తెలంగాణలో కులగణన పూర్తి చేసినందున.. రాష్ట్రంలో బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని భావిస్తోంది. ఇందులోభాగంగా వీహెచ్ తోపాటు మిగతా బీసీ నేతలకు త్వరలో పదవులు వరించే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

# టీడీపీలో చేరిన మాజీ మంత్రి ఆళ్లనాని...



సిఎం చంద్రబాబు (శుభోదయం న్యూస్) : సమక్షంలో టీడీపీలోకి ఆళ్లనాని,కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చంద్రబాబు...మాజీ మంత్రి ఆళ్ల నాని టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.కండువా కప్పి ఆళ్ల నానిని సీఎం చంద్రబాబు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు, ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, మంత్రి పార్థసారథి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, తదితరులు పాల్గొన్నారు.

# సనాతన యాత్రపై పవన్ సంచలన వ్యాఖ్యలు



ఆంధ్రప్రదేశ్ (శుభోదయం న్యూస్) : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మ యాత్ర చేపట్టే ఉద్దేశం ఉంటే అందరికీ చెప్పే యాత్ర చేస్తానని వెల్లడించారు. నాలుగేళ్ల నుంచి దక్షిణ ఆలయాల ప్రదక్షిణ చేయాలని భావించానని.. ఇన్నాళ్లకు ఆ అదృష్టం దక్కిందని అన్నారు. ఈ ఆలయాల దర్శనాల్లో వ్యక్తిగత మొక్కులు తీర్చుకుంటున్నానని జనసేనాని వెల్లడించారు. పురాతన ఆలయమైన తిరువల్లం శ్రీపరశురామ క్షేత్రాన్ని దర్శించుకున్నారు.

# వివాహ వేడుకలలో పాల్గొన్న టీడీపీ నాయకులు....



తుగ్గలి,మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు యువ నాయకులైన ఈడిగ కోటేశ్వర గౌడ్ కుమార్తె వివాహం సందర్భంగా చెన్నంపల్లి యువనాయకులు రాజేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో పత్తికొండ నియోజకవర్గపు తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రి వర్యులు కేయి ప్రభాకర్ తనయుడు రుద్ర గౌడ్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముఖ్య అతిథులుగా వివాహవేడుకలకు హాజరై నూతన వధువు వరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో తుగ్గలి మండల టీడీపీ అధ్యక్షులు రాంపల్లి ఆర్. తిరుపాల్ నాయుడు,మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు రాంపురం కొట్టాల వెంకట రాముడు చౌదరి,రాతన టీడీపీ సీనియర్ నాయకులు మనోహర్ చౌదరి,మైరాముడు,బొంది మడుగుల టీడీపీ నాయకులు గ్రామ సర్పంచు సలహాదారులు ఎస్. ప్రతాప్ యాదవ్,తదితరు పాల్గొన్నారు.

# రాతన కొత్తూరు లో వెలిసిన సుంకులమ్మ అమ్మవారును దర్శించుకున్న ఎమ్మెల్యే కె ఈ శ్యామ్ కుమార్....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోనే రాతన కొత్తూరు గ్రామ సమీపం లో ఉండే సుంకులమ్మ అమ్మవారి ను శుక్రవారం ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. రాతన కొత్తూరు సుంకులమ్మ అమ్మవారి ఆలయమునకు వచ్చిన ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్ కు స్థానిక టిడిపి నాయకులు రాతన మనోహర్ చౌదరి ,ఆలయ నిర్వహకులు కొత్తూరు పాండు కొత్తూరు కోటేశ్వరరావు, వి ఆర్ ఓ నాగేంద్ర, పంచాయతీ కార్యదర్శి శివ, డిజిటల్ అసిస్టెంట్ విజయ్ లు స్వాగతం పలికి శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సుంకలమ్మ అమ్మవారుకు



ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ 101 టెంకాయలు కొట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కృష్ణమూర్తి చౌదరి, కొత్తూరు సుంకన్న, వన్నూరప్ప ,నాగేష్ ఆవుల రాముడు, పులికొండ రాతన ఈరన్న స్వామి, మైరాముడు, వెంకటపతి, శ్రీనివాసులు గౌడు, తిరుపాల్ నాయుడు, వెంకట్రామ చౌదరి, సత్య ప్రకాష్, ఫీల్డ్ అసిస్టెంట్ లు శ్రీనివాసులు, కురువ దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ ,ఎస్సై కృష్ణమూర్తి, పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# రంగ రంగ వైభవంగా వేణుగోపాలస్వామి కల్యాణం - దేవేరులతో కలిసి ఊరేగిన స్వామి



రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : రెంటచింతలలోని వేణుగోపాలస్వామి ఆలయం తృతీయ వార్షికోత్సవం పురస్కరించుకుని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కల్యాణం రంగ రంగ వైభవంగా శుక్రవారం నిర్వహించారు. ఆలయంలో ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కల్యాణం జరిపారు. రుక్మిణి దేవి, సత్యభామలను పెళ్లి కుమార్తెలుగా చేసి ,పట్టు వస్త్ర విశేష అలంకరణతో ముస్తాబైన స్వామివారిని కల్యాణ వేదికపై ఆసీనులను చేశారు.మామిడాకుల తోరణాలు, అరటి పిలకల స్వాగతాలు, వేద పండితుల మంత్రావచనాలు, మంగళ వాయిద్యాలు నడుమ స్వామివారి కల్యాణ క్రతువు నిర్వహించారు. విష్వక్సేనారాధన, కంకణధారణ, అగ్ని ప్రతిష్టాపన, మాంగల్య పూజ, పుణ్యాహవచనం,లగ్నాష్టకం, చూర్ణిక,



మహా సంకల్పం, మంగళసూత్రధారణ తదితర శాస్త్రోక్త ఘట్టాలతో,వేదమంత్రోచ్చారణలతో ప్రధాన యాజ్ఞికుడు కారంపూడి కృష్ణమాచార్యులు చేతుల మీదుగా మాంగల్య ధారణ చేయించారు. స్వామి, అమ్మవార్లకు నక్షత్ర హారతి, మంగళ హారతి సమర్పించడం ద్వారా కల్యాణ ఘట్టం ముగిసింది.కల్యాణాన్ని కనులారా వీక్షించిన భక్తులు భక్తి పారవశ్యంతో పులకించి పోయారు.భక్తుడు వెనిగండ్ల నరసింహారావు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.కల్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల పంపిణీ,అన్న ప్రసాదం వితరణ చేశారు. సాయంత్రం దేవేరులతో కలిసి స్వామి వారిని పుర వీధుల్లో ఊరేగించి గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పల్లెర్ల సత్య వెంకట్రామిరెడ్డి పర్యవేక్షణలో ఆలయ పూజారి గొట్టిపాళ్ల కృష్ణమాచార్యులు,ఆలయ అనువంశిక ధర్మకర్తలు కల్యాణోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు.

# ఉపాధ్యాయుల మధ్యన ఘనంగా ఆక్స్ ఫర్డ్ ఇంటర్ నేషనల్ స్కూల్ చైర్మన్ సనత్ కుమార్ జన్మదిన వేడుకలు




తనకల్లు, మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్): మొలకలచెరువులోని శ్రీ శారద గ్రూప్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ సనత్ కుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఉపాధ్యాయుల మధ్యన



పండుగ వాతావరణం లో ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. ఎంతోమంది విద్యార్థులకు విజ్ఞాన సంపదను అందజేసిన విజ్ఞాన ప్రదాత సనత్ కుమార్ అని కొంతమంది వక్తలు కొనియాడారు. విద్యార్థులకు స్వీట్స్ పంచిపెట్టారు.

# మాజీ ఎమ్మెల్యే కదిరిబాబురావును కలిసిన ఎపిటీఎఫ్ నాయకులు,



పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి మాజీఎమ్మెల్యే కదిరిబాబురావును మండల ఎపిటీఎఫ్ నాయకులు శుక్రవారం శీలంవారిపల్లి గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కదిరి పెద్దల్లుడు విష్ణు స్వరూప్ అకాలమరణం బాధాకరమని సానుభూతి వ్యక్తంచేశారు.అనంతరం విద్యారంగం అభివృద్ధికి ఎపిటీఎఫ్ సంఘం బలోపేతానికి తమసహకారం అందించాలని తెలిపి మండలంలో పాఠశాలల విలీన ప్రక్రియ సక్రమంగా జరిగేలా చూడాలని ఎమ్మెల్యేగా ఉన్నపుడు నియోజకవర్గ అభివృద్ధికి చేసినకృషి చారిత్రాత్మకమని అన్నారు .అదేవిధంగా శీలంవారిపల్లెలో జూనియర్ కళాశాల ఏర్పాటుతో ఆర్థికస్థోమత లేక చదువు మానుకున్న పిల్లలకు ఉచితంగా స్వంతఖర్చుతో అన్నివసతులు కల్పించడం గొప్పవిషయమని తెలిపి పలువిషయాలు చర్చించారు.ఈసందర్భంగా కదిరిబాబురావును కలిసినవారిలో ఎపిటీఎఫ్ నాయకులు షేక్ నాయబ్ రసూల్,తోటశ్రీనివాసులు, జె.యస్. ఆనంద్ బాబు,జి.రామకృష్ణ, డి.సుబ్బారాయుడు, అహ్మద్, సీఆర్పీ సతీష్, రమేష్ ,పలువురు ఉన్నారు.

# ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశం



ఎర్రగొండపాలెం మండల రిపోర్టర్ - నారాయణ శుభోదయం న్యూస్ : యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు భారీ స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు పాల్గొని జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు గారు




మాట్లాడుతూ.. వెనుకబడిన పశ్చిమ ప్రాంత నిరుద్యోగ యువత కోసం ఎన్ని జాబ్ మేళాలు అయిన నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో 21 కంపెనీల ప్రతినిధులు పాల్గొని అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించారు. అనంతరం టీడీపీ మండల నాయకులు ఎంపికైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్స్ అందజేశారు.కార్యక్రమంలో జిల్లా స్కిల్ సెంటర్ మరియు నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు, పలు శాఖల అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, భారీగా అభ్యర్థులు పాల్గొన్నారు.

# పొంకం చిన యోగయ్య (కత్తి ) కుమారుడి పుట్టు వెంట్రుకలు వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన.... కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): పొంకం చిన యోగయ్య (కత్తి ) కుమారుడి పుట్టు వెంట్రుకలు వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్. ఈ కార్యక్రమంలో మేకల చిరంజీవి, రామకృష్ణ,కాసుల బాలరాజు, బత్తుల మాలి, నాగేశ్వరావు, నాగయ్య, వెంకటయ్య, బూరేష్, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టంగుటూరు నిర్మలా ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సు!



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- మండల పరిధిలోని తూర్పునాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో శుక్రవారం టంగుటూరు నిర్మల ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో గ్యాస్ వినియోగదారుల భద్రత మరియు అవగాహన అనే అంశంపై సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టంగుటూరు నిర్మల ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ అధినేత నాగదేవర బాలాజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు గ్యాస్ వినియోగంపై



తీసుకోవలసిన జాగ్రత్తల గురించి గ్యాస్ సిలిండర్ల రకాలు వాటి వివరాలు గురించి సంబంధిత ఏజెన్సీ సిబ్బంది తెలియజేయడం జరిగింది. తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఎన్ వి సుధారాణి చేతుల మీదుగా విద్యార్థినీ విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఉమాదేవి ఈశ్వరమ్మ జ్యోతి శ్రీనివాసరావు సురేష్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మరియు టంగుటూరు నిర్మల గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ప్రత్యేక అవసరాలు గల పిల్లల స్థితిగతులపై ఇంటింటికి సర్వే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు వారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 10వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ప్రత్యేక అవసరాలు గల పిల్లలు మరియు నిస్సహాయ స్థితిలో ఉన్న చిన్నారుల స్థితిగతులు తెలుసుకొనుట మరియు వారి సంక్షేమము కొరకు ఇంటింటికి సర్వే నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కోర్టు సూచనలతో మండల న్యాయ సేవాధికార సంస్థ కందుకూరు కోర్టు సారథ్యంలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మరియు వైద్య శాఖ అందరి సమన్వయంతో శుక్రవారం సింగరాయకొండ మండలం డ్రైవర్ పేట కాలనీలో ఇంటింట సర్వే నిర్వహించారు.పోషకాహార లోపం ఉన్న చిన్నారులకు వారి తల్లులకు తగు సూచనలు సలహాలు ఇస్తూ 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలు తల్లులుగా కాకూడదు, అంటే బాల్య వివాహాలు నేరము అనే అంశము తెలియజేసారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ షేక్ రిజ్వాన,న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం షేక్ నసిమూన్, కందుకూరు కోర్టు సిబ్బంది,అంగన్వాడీ టీచర్లు వరలక్ష్మి మరియు ప్రసన్న పాల్గొన్నారు.

## జోసెఫ్ పాస్టర్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్ కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ రావినూతల కోటయ్య మాదిగ



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): వెలిగడ్ల మండలం ఉమ్మడి చెరువు గ్రామంలో పల్లె పోగు యోహాన్ తండ్రి జోసెఫ్ పాస్టర్ పార్థివదేహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నేలపాటి రాజు మాదిగ, నియోజకవర్గ ఇన్చార్జ్ రావినూతల కోటయ్య మాదిగ, గూడూరు శేఖర్ మాదిగ, పల్లె పోగు యోహాన్, కుమ్మరి కుంట రాజు,గంగవరపు రోజెస్, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్, తాతపూడి నాని, జుటికే రామయ్య, పరిశపోగు బాబు, తదితరులు పాల్గొన్నారు.

## బంగారు బాల్యం పై సమీక్షా సమావేశం



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్) : కనిగిరి మండల పరిషత్ కార్యాలయంలో బంగారు బాల్యం, మిషన్ శక్తి సంబందించిన టాస్క్ ఫోర్స్ కమిటి సమావేశం శుక్రవారం ఎం పి డి ఓ హనుమంతరావు అధ్యక్షతన నిర్వహించి పలు అంశాలపై చర్చిచ్చారు.బడి ఈడు పిల్లలందరూ బడుల్లో ఉండాలని, బాల కార్మికులుగా కొనసాగారాదని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను డి ఎల్ డి ఓ శ్రీనివాస రెడ్డి ఆదేశించారు. బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా నివారణకు తీసుకున్న చర్యలు, ఆధార్ కార్డు నమోదు, బర్త్ సర్టిఫికెట్స్,0-18 సంవత్సరాల వనరబుల్ పిల్లల సర్వే పై సమావేశం లో సమీక్షించారు.వంద శాతం ఇన్స్టిట్యూషన్ డెలివరీలు ప్రోత్సాహించాలని సూచించారు.జెడ్ పి పి ఎం.కస్తూరి రెడ్డి, ఎం పి పి డి.ప్రకాశం మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు పిల్లలపై ప్రధానంగా దృష్టి సారిస్తూ వారిలో అక్షరాస్యత,ఆరో%ా

## ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి శ్రీ స్వర్గీయ దామోదరం సంజీవయ్య జయంతి కార్యక్రమం



దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా దోర్నాల శాఖ గ్రంథాలయము నందు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి శ్రీ స్వర్గీయ దామోదరం సంజీవయ్య జయంతి కార్యక్రమము శాఖా గ్రంథాలయం దోర్నాల నందు జరుపుకొనుట జరిగినది స్వర్గీయ దామోదరం సంజీవయ్య చిత్రపటమునకు గ్రంథ పాలకుడు డి వెంకటసుబ్బారెడ్డి పూలమాలవేసి ఘనముగా నివాళులు అర్పించడం జరిగినది . అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు దేశం కోసం దామోదరం సంజీవయ్య గారు చేసినటువంటి సేవలు గురించి వివరించడం జరిగినది. తదుపరి ఎం చందు (జెడ్పిహెచ్ఎస్ స్కూల్ టీచర్) మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య గారు ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఆయన చేసినటువంటి సేవలు గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగినది.

## ఉండేల వారి పెండ్లిసందడిలో పాల్గొన్న ఇంచార్జి దద్దాల



కనిగిరి రిపోర్టర్ - జి.ప్రసాద్ రావు శుభోదయం న్యూస్ : కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో గల కొత్తూరులో ఉండేల రామిరెడ్డి, రత్తమ్మ గార్ల కుమారుడు ఉండేల వెంకటేశ్వర రెడ్డి పెండ్లిసందడిలో పాల్గొని ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి,సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పల్నాటి భాస్కర్ రెడ్డి, ఆవుల తిరుపతిరెడ్డి, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, శ్యామల సాంబిరెడ్డి,నారాయణ రెడ్డి, ఈర్ల శ్రీను, దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి, మడతల వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల ఆ లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు: సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్




దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య ( శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం దోర్నాల తాసిల్దార్ కార్యాలయని మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రీ వి నాగ్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రిజిస్టర్లను తదితర రికార్డులను పరిశీలించారు. దోర్నాల తహసిల్దార్ కిన్నెర శాంతి డిప్యూటీ తాసిల్దార్ సాలమ్మ ఇతర సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో తీవ్రఅసంతృప్తి వ్యక్తం చేశారు. తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలను అడుగగా తాసిల్దార్ కిన్నెర శాంతి డిప్యూటీ తాసిల్దార్ సాలమ్మ ఇతర సిబ్బంది వీఆర్వోలు ఆఫీసులో ఉండటం లేదని ఎన్నిసార్లు తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగిన ఏమి పనులు చేయడం లేదని విన్నవించుకున్నారు. అందుబాటులో ఉండటం లేదని మా సమస్యలను పరిష్కరించడం లేదని చెప్పారు. సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ ను విలేకరులు అడుగగా విధుల పట్ల ఆ లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు అన్నారు. తాసిల్దారు డిప్యూటీ తాసిల్దార్ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. సమయపాలన పాటించకుంటే కాలమే సమాధానం చెబుతుందని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి పనులు చేయాలని అన్నారు. నేను చేసే పని నేను చేస్తాను అని అన్నారు.

## వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలి

### ఈనెల 17న మార్కాపురం

### సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయండి



యర్రగొండపాలెం, నియోజకవర్గ ఇంచార్జి - కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్) : పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని, ఈ నెల 17వ తేదీన మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1995లో శంకు పనిచేసిన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణం నిధుల కొరత వలన నత్తనడకన సాగుతుందన్నారు. గత ప్రభుత్వం గానీ, నేటి కూటమి ప్రభుత్వం గానీ ప్రాజెక్టు పట్ల చిత్తశుద్ధి చూపడం లేదన్నారు. దాని ఫలితంగా ప్రాజెక్టు నిర్మాణం ఆగిపోయి ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతం కరువు కోరల్లో కూరుకు పోయిందన్నారు. ఇటీవల సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ నాయకత్వన సిపిఐ ప్రకాశం జిల్లా బృందం రాష్ట్ర నీటి శాఖ పారుదల మంత్రివర్యులు నిర్మల నాయుడుని కలిసి విజ్ఞప్తి చేయగా వారు వచ్చి ప్రాజెక్టు పనులను పరిశీలించి జరిగింది. కానీ నిధులు మంజూరు చేయడంలో ఎలాంటి పురోగతి లేదన్నారు. ఈనెల 28వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బడ్జెట్ ప్రవేశ పెట్టుటకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వానికి ఈ ప్రాజెక్ట్ ఆవశ్యకతను తెలియజేయు నిమిత్తం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కె వి కృష్ణ గౌడ్, త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాలు రామయ్య, యర్రగొండపాలెం మండల కార్యదర్శి నక్కా తిరుపతయ్య, వై వెంకట శివయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## చదువే భవిష్యత్తు

### మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యా సామగ్రి పంపిణీ



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):-ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, సోమరాజుపల్లి పంచాయతీ: ఫకీరు పాలెం ప్రాథమిక పాఠశాలలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు, దుస్తులు మరియు విద్యాసామాగ్రి అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ స్వర్ణ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, పేదరికం ఎప్పటికీ చదువుకు అడ్డంకి కాకూడదని, విద్యే సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి మార్గమని పేర్కొన్నారు. విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, మానవతా స్వచ్ఛంద సంస్థ ఈ విధంగా విద్యార్థుల సహాయార్థం ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.మానవతా సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి రామలక్ష్మమ్మ మాట్లాడుతూ, తాము పేదరికంలో పెరిగినా గురువుల ఆశీస్సులతో ఉన్నత విద్యను అభ్యసించామనీ, సమాజంలో ఇంకా ఎన్నో మానవతా విలువలతో కూడిన మహనీయులు బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సుధాకర్ రెడ్డి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాంబాబు, మానవతా సభ్యులు కోటపాటి నారాయణ, మహంకాళి నరసింహారావు, కె.వి. రత్నం, రిటైర్డ్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, పాఠశాల కమిటీ చైర్మన్ కత్తి పద్మ, తల్లిదండ్రులు మరియు గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు రైతులకు సూచనలు



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): ప్రకృతి వ్యవసాయ విధానాలను అమలు చేస్తూ, సింగరాయకొండ మండలం పాకల, శానపూడి గ్రామాల్లో రైతులు మంచి ఫలితాలు సాధిస్తున్నారు.పాకల గ్రామంలో, రైతు షేక్ శుభాని వరి పొలాల్లో గింజల నాణ్యత మరియు బరువు పెరిగేలా సప్తదాన్యాల టానిక్ తయారు చేసి పిచికారీ చేశారు. ఇది విత్తనాల ఆరోగ్యవృద్ధికి తోడ్పడుతోందని తెలిపారు.శానపూడి గ్రామంలో, మన్నం రమణయ్య తన కాకర వంగ పంట పెరుగుదల కోసం ద్రవ జీవామృతాన్ని డ్రిప్ ద్వారా పంపించడం జరిగింది. ఈ విధానం మట్టి సారాన్ని పెంచి, పంట ఆరోగ్యాన్ని మెరుగుపరిచేలా సహాయపడుతుంది.అంతేకాక, అన్ని రకాల పంటలకు పుల్లటి మజ్జిగ పిచికారీ చేయడం ద్వారా ఆకు మచ్చ, కాయ మచ్చ, బూజు తెగుళ్లను నివారించవచ్చని రైతులు సూచిస్తున్నారు.ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ విభాగం మండల ఇంచార్జ్ శ్రీ ఏ . వెంకటరమణ మాట్లాడుతూ, ఈ విధానాలను పాటించడం ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో ఆరోగ్యవంతమైన అధిక దిగుబడులు పొందగలరని తెలియజేశారు.



## పెద్ద దోర్నాల్లో ముస్లిం సోదరుల పెద్ద రాత్రి వేడుకలు



దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం లో గురువారం రాత్రి కొత్త మసీదు లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పవిత్రమైన ఉపన్యాసాలు వినిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో ప్రార్థన చేశారు. అన్నదానం నిర్వహించి సామాజిక ఐక్యతను చా టారు. గ్రామ పెద్దలు మత నాయకులు వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. సమరస్యం ఐక్యత తో ముస్లింలందరూ భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు ముస్లిం సోదరులందరూ పాల్గొన్నారు.

## అన్నదానం చేసి ఎంతో మంది గర్భిణీ స్త్రీల ఆకలి తీర్చండ నా పూర్వజన్మపుణ్యం లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రమానందన్



లేపాక్షి ఫిబ్రవరి 14 మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్ ) : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి వారం జరిగే పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ మహిళలకు శ్రీమతి కీ,, శే,, రమామణి చారిటబుల్ట్రస్ట్ఆధ్వర్యంలో,ట్రస్ట్ అధినేత, సమాజ సేవకులు,లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం శ్రీ రమానందన్ ఈ రోజు (14-02-2025)దాదాపు 85 మంది మహిళలకు ఉచితంగా పౌష్టికాహారంఅందజేసేకార్యక్రమం ప్రతి వారం లాగే యథా విధిగానిర్వహించడంజరిగింది.కరణం శ్రీ రమానందన్ గారు వారితల్లిపేరుమీదమాతృమూర్తులకు(గర్భిణిలకు )భోజనంఉచితంగా అందజేయడం నా అదృష్టం అనిఅయనసంతోషం వ్యక్తంచేశారు.ఈకార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, చైర్మన్ రమానందన్ మిత్రమండలి పాల్గొన్నారు.

## నూతన మండల అధ్యక్షులు చైతన్యం తో పనిచేయండి.



లేపాక్షి మండల ఫిబ్రవరి 14 రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్ ) లేపాక్షి మండలం బీజేపీ నూతనంగా లేపాక్షి మండల అధ్యక్షులు గా బాధ్యతలు చేపట్టిన బీజేపీ మండల అధ్యక్షులు ఎం నరసింహా



మూర్తి నీ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శుక్రవారం ధర్మవరం లో ఏర్పాటు చేసిన సమావేశం లో సన్మానించారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్ స్వామి నూతన మండల అధ్యక్షులు గా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి గ్రామ స్థాయిలో మండల స్థాయిలో బీజేపీ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ పార్టీ నీ బలోపేతం చేయాలని మండల అధ్యక్షులకు సూచించారు.

## అడపా శ్రీధర్ పుట్టినరోజు పలు సేవా కార్యక్రమాలు



ఒంగోలు, శుభోదయం న్యూస్ : అడపా శ్రీధర్ పుట్టినరోజు సందర్భంగా మామ న్యాయవాది పోకల వెంకట రామారావు ఆధ్వర్యంలో ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయం నందు పేదలకు భోజనం వసతి ఏర్పాటు తో వృద్ధులకుపండ్లు కాయలు పంపిణీ చేశారు. అడపా శ్రీధర్ పుట్టినరోజు వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఒంగోలు నగర్ అభివృద్ధి కమిటీ




అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ.. పుట్టిన రోజున ఆడంబరాలకు పోకుండా ఇలా సమాజ సేవ చేయడం ఆదర్శనీయం అన్నారు అనాథలకు స్వీట్లు పండ్లు కాయలు తోపాటు పట్టెడన్నం పెట్టి వారి కళ్ళల్లో ఆనందం చూడటం ఎనలేని సంతోషాన్ని కలిగించిందని అన్నారు. చెన్నారెడ్డి రామయ్య చౌదరి మాట్లాడుతూ పోకల వెంకట రామారావు గారు వారి కుటుంబంలో పుట్టినరోజులు పెళ్లి రోజులు ముఖ్యమైన రోజుల్లో అర్భాటాలకు పోకుండా పేదలకు ఆర్థికంగా అండగా ఉండి సేవా కార్యక్రమాలు చేయడం పదిమందికి ఆదర్శనీయమని కొనియాడారు . ఈ సేవ కార్యక్రమంలో శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి. చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## మార్మూల గ్రామంలో దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన సైనికులకు ఘన నివాళులు:భాజపా జిల్లా నాయకులు జయరాం...





ఉమ్మడి, అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్) :- కదిరి పట్టణంలోని దేశ వ్యాప్తంగా నివాళులు అర్పిస్తూ పుల్వామా ఉగ్ర దాడిలో ప్రాణాలు అర్పించిన వీర జవాన్లకు ఈరోజు నంబుల పూలుకుంట మండల పరిధిలోని దిగువ గూటిబైలు గ్రామం నందు భారతీయ జనతా పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా సమాచార చట్ట హక్కు జిల్లా కన్వీనర్ జయరాములు మాట్లాడుతూ ఈ నివాళి కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఘన నివాళులు అర్పించడం జరిగిందని.వీర జవాన్లు దేశానికి అందించిన సేవలను ఈ సందర్భంగా ప్రస్తుతించడంతో పాటు దేశ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ రక్షణ రంగం అభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించడం జరిగింది.అదే విధంగా ఈరోజు దేశ ప్రజలందరూ ప్రశాంతంగా నిద్రపోతున్నారంటే వీటికి ప్రధాన కారణం దేశ సరిహద్దుల్లో సైనికుల యొక్క ప్రాణాలను పణంగా పెట్టి వారి కుటుంబాలను వదులుకొని మనకోసం విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన దాదాపు 40 మందికి పైగా స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించడం జరిగిందన్నారు.ఈ నివాళి కార్యక్రమంలో గ్రామ ప్రజలు వేమనారి,రామాంజులు, ఆంజనేయులు,సుబ్బన్న, భాస్కర్ ఆదెన్న, కొండమ్మ,మల్లేశ్వరి,ఆదెమ్మ,లక్ష్మీ నరసమ్మ మరియు గ్రామస్థులు పిల్లలు పాల్గొన్నారు.

## అనాధాశ్రయానికి నిత్యవసర సరుకులు అందజేత :




లింగసముద్రం, మండల రిపోర్టర్ - సురేష్ (శుభోదయం న్యూస్ ): లింగసముద్రం పంచాయతీ పరిధిలోని జంగరెడ్డిపాలెం గ్రామానికి చెందిన మద్దిశెట్టి రజిని, గ్రామానికి చెందిన మరికొందరు ఎయిడ్స్,అనాధ బాల బాలికలకు 15 వేల రూపాయలు విలువ చేసే నిత్యావసర వస్తువులు అందజేసి తన సేవాభావ గుణాన్ని చాటుకున్నారు. జంగారెడ్డిపాలెంలో వ్యసాయకుటుంబంలో పుట్టి కష్టం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రజినికి అనాధలకు సాయం చేయాలనే ఆలోచన రావడంతో తన గ్రామానికి చెందిన కొట్టె రవి,కదిరి వెంకటేష్,పిడుగు నాగరాజు,జొన్న సుజాతల సహకారంతో 15 వేల రూపాయల విలువ గల బియ్యం,నిత్యావసర వస్తువులు సేకరించి బోగోలు మండలం భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలోని అనాధలకు సహాయం అందజేశారు.ఆదరణ కేంద్రం నిర్వహకురాలు భవాని మాట్లాడుతూ రజిని సేవాభావ గుణాన్ని అభినందిస్తున్నానని, ఇటువంటి సహాయగుణం ఉన్నవాళ్లు సమాజానికి అవసరం అన్నారు.

## బంగారు బాల్యం పై మండల స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం



పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): బంగారు బాల్యం పై ఎంపీడీవో బి సురేష్ అధ్యక్షతన శుక్రవారం మండల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో టాస్క్ ఫోర్సు కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. కలెక్టర్ తమీ%శీ% అన్సారియా ఆదేశాల మేరకు ప్రతినెల రెండవ శుక్రవారం బంగారు బాల్యం పై మండల స్థాయి అధికారులు స్వచ్ఛంద సంస్థలు మండల స్థాయి సమావేశం నిర్వహించడమైనది. ఈ సమావేశంలో బాల కార్మిక వ్యవస్థ పై, బాల్య వివాహాలు పై , బాలల అక్రమ రవాణా పై , విద్యార్థులు డ్రాప్ అవుట్స్ లను గుర్తించే వారిని పాఠశాలలో చేర్పించడం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించడం, వెట్టి చాకిరి నిర్మూలన,%శీ% నుండి 6 సంవత్సరాల లోపు బాల బాలికలకు ఆధార్ అప్డేట్ నిర్వహించడం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించి తీర్మానించడం జరిగింది.ఈ సమావేశం లో తహసిల్దార్ కేవీ రామారావు , ఎంఈఓ డివి సుబ్బారావు ఎంఈఓ 1, ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు ఎం వి ఎస్ శివ పార్వతి , గోళ్ళ. పద్మజ , ఏపీఎం జి విద్యాసాగర్ , కానిస్టేబుల్స్ శ్రీనివాసులు , స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ హాజరైనారు.

## అయోడిన్ మీద ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ సంస్థ వారి ఆధ్వర్యంలో




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):- ములగుంటపాడు ప్రభుత్వ విద్యార్థులకు వయోజన బాలలు కు అయోడిన్ యొక్క ఉపయోగాలు వాటి వలన కలిగే రుగ్మతలు అయోడిన్ యొక్క ఉపయోగాలు గురించి తెలియజేస్తూ ఐ జి డి టీమ్ డాక్టర్ ప్రదీప్ మరియు జిల్లా కో ఆర్డినేటర్ శ్రీను టీం ద్వారా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ది ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ సంస్థ డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ఈనాడు సమాజంలో అయోడిన్ లోపం వలన ముఖ్యంగా థైరాయిడ్ మరియు మానసిక వైకల్యము ఏకాగ్రత లోపించడము అంగవైకల్యము మానసిక అభివృద్ధి లోపించడం వంటి సమస్యలను వయోజన మహిళలు వయోజన బాలలు పాలిచ్చే తల్లులు గర్భిణీ స్త్రీలు ఎక్కువగా గురవుతున్నారని దేనికి గల ముఖ్యమైనటువంటి కారణము శరీరంలో అయోడిన్ సరైన మోతాదులో లేకపోవడమేనని తెలిపారు ఈ యొక్క అయోడిన్ లోపాన్ని నివారించడానికి అయోడిన్ అధికంగా ఉండే సముద్రపు చేపలు ఆకుకూరలు తాజా పండ్లు తాజా కూరగాయలు చాపలు గుడ్లు ప్రాలు పాలు మొదలగు అన్ని రకాల చిరుధాన్యాలను తీసుకోవడం ద్వారా శరీరంలో అయోడిన్ లోపాన్ని బాగా తగ్గించవచ్చని వివరించడం జరిగినది నేటి ఆధునిక ప్రపంచంలో ఆహారము లేకపోవడం వల్ల శరీరానికి కావలసినటువంటి పోషక పదార్థాలు అందక అయోడిన్ లోపం కూడా ఏర్పడి అనేక అనారోగ్య సమస్యలకు దారితీస్తుందని వివరించడం జరిగింది మనం తీసుకునే ఆహారంలో సమతుల్లా ఆహారం అనగా కార్బోహైడ్రేట్స్ ప్రోటీన్లు విటమిన్లు ఎగ్జామ్స్ కలిగినటువంటి మినరల్స్ మొదలగు వాటిని సమపాళ్లో తీసుకోవడం ద్వారా అయోడిన్ తో పాటు పోషకహార లోపాన్ని ఐరన్ లోపాన్ని కూడా నివారించవచ్చునని తెలిపారు ఈ కార్యక్రమంలో సమస్త సిబ్బంది రంగ లక్ష్మి, అరుణ జ్యోతి, రేవతి, దివ్య మరియు స్థానిక పాఠశాల సిబ్బంది,ఆశా వర్కర్లు అంగన్వాడి సిబ్బంది పాల్గొనడం జరిగింది

## నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ భూ పరిహారం మంజూరు ఫలించిన ఎమ్మెల్యే ఉగ్రగారి కృషి

సీఎం చంద్రబాబు, లోకేష్, సీస్ విజయానంద్ కు కృత్ణతలు తెలిపిన కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర





కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ కు సంబంధించిన పనులు వేగవంతంగా జరిగేందుకు మార్గం సుగమం అయినట్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ రైల్వే లైన్ పనులకు గాను 116.44 ఎకరాలకు 12.50 కోట్లు మంజూరు అయ్యాయి. ఈనెల 4వ తేదీన నారా లోకేష్ మరియు %జూ% విజయానంద్ ను కలసి పరిహారం మంజూరు గురుంచి వినతిపత్రం అందజేయడం జరిగింది. నడికుడి - శ్రీకాళహస్తి మార్గంలో ప్రతిపాదించిన గార్లపేట స్టేషన్ నుండి కనిగిరి స్టేషన్ పరిధిలోని 2.7 %ఎవ% పరిధిలో ఉన్న భూములకు సంబంధించిన పరిహారం శుక్రవారం 12,38,68,265 / - మొత్తం 116.44 ఎకరాలకు సంబంధించిన రైతుల ఖాతాల్లో జమచేయడమైనది. రైతుల ఖాతాల్లో భూ పరిహారం జమ కావడం రైలు మార్గ పనులు వేగవంతంగా సాగేందుకు అవకాశం ఉంటుంది. దీంతో కనిగిరి నుంచి పామూరు వరకు సంబంధిత మార్గంలో రైల్వే పనులు మరింత చురుగ్గా సాగుతాయి. ఇందుకు సహకరించిన సీఎం చంద్రబాబు నాయుడుకు, నారా లోకేష్ కు, సీస్ విజయానంద్ కు కృత్ణతలు తెలియజేసారు.

## నారా వారి కళ్యాణ మహోత్సవములో పాల్గొన్న ఇంచార్జి దద్దాల



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్): సియస్ పురం మండలం రామాపురం గ్రామానికి చెందిన నారా బాలసిద్ధారెడ్డి, ఓబులమ్మ గార్ల కుమారుడు నారా వీరనారాయణ రెడ్డి కళ్యాణ మహోత్సవముకు హాజరై ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి,సర్పంచ్ పాలగుళ్ల లక్ష్మి నారాయణ, మాజీ ఎంపీటీసీ పాలగుళ్ల మల్లికార్జున రెడ్డి,పాలగుళ్ల రత్నా రెడ్డి, బేరి తిరుపతిరెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పల్నాటి భాస్కర్ రెడ్డి,నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలురెడ్డి, సర్పంచ్ ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ నారా బ్రహ్మ రెడ్డి, సర్పంచ్ చెరుకుపల్లి రాధారెడ్డి, సిద్దు వెంకటరెడ్డి,పాలగుళ్ల సూర్యనారాయణ రెడ్డి,బక్క భాగ్యరాజ్,జాన్సన్,శ్యామల సాంబిరెడ్డి,శేఖర్ రెడ్డి,దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి,మడతల వెంకటేశ్వర రెడ్డి, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు..

## యెర్రదొడ్డి గంగమ్మ ఆలయం వద్ద హలాల్ పద్ధతిలో కాకుండా ఝుట్కా పద్ధతిలోనే నిర్వహించాలి- హిందూ ధార్మిక సంస్థలు.





ఉమ్మడి,అంతపురం జిల్లా బ్యూరో నరేంద్ర "(శుభోదయం న్యూస్):- శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం కుటాగుళ్ల గ్రామంలో వెలసిన గ్రామదేవత ఎర్రదొడ్డి గంగమ్మ తల్లి.ఈ గ్రామదేవత గంగమ్మ తల్లికి ప్రతి మంగళవారం , ఆదివారం ముక్కుబడులు తీర్చుకోవడం కోసం భక్తులు వేల సంఖ్యలో వస్తుంటారు.ఆ క్రమంలో అమ్మవారికి కోళ్లను,పొట్టేళ్లను ముక్కుబడిగా సమర్పిస్తారు.ఇది గ్రామదేవతలకు హిందూ సాంప్రదాయాల నైవేద్యంగా ఈ పద్ధతి హలాల్ పద్ధతిలో అన్యమస్తులు నిర్వహిస్తున్నారు.కావున ఈ పద్ధతిలో ఇది హిందూ సాంప్రదాయ కాదు కావున ఝూట్కా పద్ధతిలో అమ్మవారికి నైవేద్యం సమర్పించాలని కోరుతూ ఆలయప్రాంగణంలో దేవాదాయ ధర్మాదాయ అధికారులు ఒక బోర్డును ఏర్పాటు చెయ్యాలని , ఆలయ పరిధిలోని దుకాణాలు అనుమతులు కేవలం హిందువులకే అనుమతులు ఇవ్వాలని ,అమ్మవారి దర్శనం కోసం భక్తులకు వీధిదీపాలు,సరైన వసతి సదుపాయాలు కల్పించాలని హిందూ ధార్మిక సంస్థల తరపున దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు వినతిపత్రం అందించడం జరిగింది.ఈ సమస్యపై దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు సానుకూలంగా స్పందిస్తూ హిందూ సంప్రదాయాలను , గ్రామ కట్టుబాట్లను పరిగణనలోకి తీసుకుని సమస్యలను పరిష్కరిస్తామని , ఆలయ ప్రాంగణంలో హలాల్ పద్ధతి నిషేధిస్తూ ఒక బోర్డు కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ , భజరంగ్ దళ్, ఆర్ ఎస్ ఎస్ సభ్యులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

## వృద్ధాప్య పెన్షన్ మొట్ట మొదట ప్రారంభించిన ఘనత మాజీ సీఎం దామోదర్ సంజీవయ్యది

సంజీవయ్య జయంతి వేడుకల్లో హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ




శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో వై పోతులయ్య (శుభోదయం న్యూస్): వృద్ధాప్య పెన్షన్ మొట్టమొదట ప్రారంభించిన ఘనత దివంగత మాజీ ముఖ్యమంత్రి దామోదర్ సంజీవయ్యకు దక్కుతుందని బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ తెలిపారు. శుక్రవారం పెనుకొండ పట్టణంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు శివరామకృష్ణ ఆధ్వర్యంలో పెనుకొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ నందు భారత దేశంలో మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి అయిన దివంగత దామోదరం సంజీవయ్య జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు శివరామకృష్ణ తన బృందంతో కలిసి సంజీవయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య కాంగ్రెస్ పార్టీలో అంచలంచెలుగా ఎదుగుతూ అనేకసార్లు ఎమ్మెల్యేగా ఎంపీగా పని చేస్తూ దేశంలో మొట్టమొదటిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా చరిత్ర సృష్టించి, రాష్ట్ర అభివృద్ధి కోసం వ్యవసాయాన్ని, పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, నేడు అమలు చేస్తున్న వృద్ధాప్య పెన్షన్ మొట్టమొదటిసారి అమలు చేసిన ఘనత సంజీవయ్య దక్కుతుందని కొనియాడరు. దేశంలో మొట్టమొదటిసారిగా జాతీయ కాంగ్రెస్ కు రెండు సార్లు అధ్యక్షుడు అయిన ఘనత దామోదరం సంజీవయ్య కే దక్కుతుందని ఆయన గొప్పతనం గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు.ఈ కార్యక్రమంలో డివిఎంసి సభ్యులు రామాంజినప్ప, బహుజన చైతన్య వేదిక గౌరవ సలహాదారులు మీడియా సలహాదారులు రాము,తదితరులు మాట్లాడం జరిగినది.ఈ కార్యక్రమం లో బహుజన చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి రవికుమార్,రాము,పోతన్న, లీగల్ సెల్,మీడియాసలహాదారులు, కోశాధికారి రామాంజినప్ప, మారుతీ, కొలప్ప,లక్ష్మణ్ నాయక్,టెంపో శీనా,సానిపల్లి ప్రవీణ్, రంగస్వామి ,పెనుకొండ ఎస్సీ కాలనీ యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## మంజూరైన గృహ లబ్ధిదారుల పరిశీలన...! గ్రామ సర్పంచ్ - నారాయణరావు. ఆధ్వర్యంలో..!!!



విజయనగరం,జిల్లా ప్రతినిధి. బొద్దాన. శ్రీనివాస్. (శుభోదయం న్యూస్):బొబ్బిలి మండలం, శివడవలస గ్రామంలో గృహాలు మంజూరైన లబ్ధిదారులను గ్రామ సర్పంచ్ వెంగల నారాయణరావు, గ్రామ రెవెన్యూ(వి ఆర్ ఓ)వాకాడ ప్రమీల, హౌసింగ్ ఇంజనీర్ అసిస్టెంట్ (రెడ్డి ప్రసన్న కుమారుల)తో కలిసి గ్రామంలోని గృహాలు మంజూరైన లబ్ధిదారులు వద్దకు వెళ్లి వారికి పూర్తిగా గృహాలు ఉన్నావా లేవా అన్న పర్యవేక్షణ శుక్రవారం నిర్వహించారు. అర్హత ఉన్నవారికి గృహాలు మంజూరు అవుతాయని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. నిరుపేదమై గ్రహాలు లేకుండా ఉన్న వారికి మాత్రమే గృహాలు మంజూరు ఈ కూటమి ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి,సుందర్రావు, (వీఆర్ఏ)రేజేటి జోజి బాబు, పిల్లి తేజ, పిల్లి అనిల్, కే, ప్రదీప్ కుమార్, పి రాధమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## లింగ సమానత్వం కోసం అందరు పాటుపడాలి : ప్రాజెక్ట్ మేనేజర్ కవిరాజు



సంగెం(శుభోదయం న్యూస్ ): సర్వోదయా యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సంగెం మండలం లోని గవిచర్ల గ్రామంలో మహిళ సహాయతా కమిటి సభ్యులకు మహిళ చట్టాల పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రాజెక్ట్ మేనేజర్ కవిరాజ్ మాట్లాడుతూ మహిళ పై,ఆడ పిల్లపై జరుగుతున్న హింసలను నివారించి ప్రతి ఒక్కరూ మహిళలను రక్షించే ముఖ్య చట్టాలైన గృహ హింస చట్టం, వరకట్న వేధింపు , నిర్భయ, లైంగిక వేధింపులు, పనీ ప్రదేశాలలో వేధింపులు , బాల్య వివాహాల నివారణ , భ్రూణ హత్యల నివారణ, మానవ అక్రమ రవాణా చట్టాల పై అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, ఆడపిల్ల పై హింసను నివారించే క్రమంలో భాగంగా సర్వోదయ సంస్థ గ్రామాలలో గ్రామ రక్షక కమిటీలు




ఏర్పాటు చేసారని తెలిపారు, కమిటీ సభ్యులు సమస్యలో ఉన్న మహిళలకు గ్రామ స్థాయిలో ఉచితగా న్యాయ, తాత్కాలిక ఆశ్రయం, వృత్తి నైపుణ్య శిక్షణ, జీవనోపాధి సహకారాన్ని అందించి మహిళలకు అండగా నిల్చి మహిళలకు హింస రహిత సమాజ ఏర్పాటుకు కృషి చేస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వోదయ సిబ్బంది వాణి, అక్తర్, మహబూబ్ పాషా , హెల్త్ వర్కర్స్ సంధ్య, పద్మ, అంగన్వాడి టీచర్లు హేమలత, కమిటి సబ్యులు ఉమ, భవ్య, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# వివిధ డివిజన్ ల లో పర్యటించి సమస్యలను పరిశీలించి అధికారులకు సూచనలు చేసిన అదనపు కలెక్టర్ కమిషనర్ జె. అరుణశ్రీ



రామగుండం మండలం రిపోర్టర్– తిరుపతి, (శుభోదయం న్యూస్) పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) ,ామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె, అరుణ శ్రీ శుక్రవారం నగరంలోని వివిధ డివిజన్ లలో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ తీరు, వివిధ సమస్యలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా పి కె రామయ్య కాలనీ లోని ఎం పి పి ఎస్ పాటశాల సందర్శించారు. పాటశాల విద్యార్థుల సౌకర్యార్థం ఎన్ టి పి సి సంస్థ ఆద్వర్యంలో డైనింగ్ హాల్ నిర్మించినప్పటికీ ఇంకా ప్రారంభించ లేదని ఉపాధ్యాయులు , విద్యార్థులు దృష్టికి తీసురావడంతో సంబంధిత ఎన్ టి పి సి అధికారులతో ఫోన్ లో సంప్రదించి వెంటనే ఉపయోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే లోతట్టు ప్రాంతాన్ని ఫ్లైయాష్ తో నింపి చదును చేయించాలని ఎన్ టి పి సి అధికారులను ఆదేశించారు. అనంతరం మార్కండేయ కాలనీ లో నాలా ఆక్రమణకు గురయిన ప్రాంతాన్ని పరిశీలించారు. యుద్ద ప్రాతిపదికన సదరు నాలా ఆక్రమణ లను తొలగించాలని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను ఆదేశించారు. వీధి వ్యాపారుల సౌకర్యార్థం వెండింగ్ జోన్స్ ఏర్పాటు చేసి కియోస్క్ లు నిర్మించడానికి సప్తగిరి కాలనీ , గోదావరి ఖని బస్ స్టాండ్ ప్రాంతాల్లో సానుకూల ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంట నగర పాలక సంస్థకు చెందిన వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# : తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం పాల్గొన్న చెట్టిపల్లి అనిల్ రెడ్డి



వర్గల్ మండల్ రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):శుక్రవారంనాడుతెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేస్తున్న జక్కిడి శివ చరణ్ రెడ్డి నీ కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చెట్టిపల్లి అనిల్ రెడ్డి, గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం నుండి గాంధీభవన్ ర్యాలీ తో వెళ్లి గాంధీభవన్లో ప్రమాణ స్వీకారం చేశారు జెక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బలోపేతం చేయాలని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,ఇండియన్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ శ్రవణ్ రావు,తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ యాదవ్,గుర్రం శ్యాంసుందర్ రెడ్డి గజ్వేల్ యువజన కాంగ్రెస్ నాయకులు నందకుమార్,శ్రవణ్ రెడ్డి,మహబూబ్,ముకుంద్ రెడ్డి,కార్తీక్ ,ప్రశాంత్ ,నాగరాజ్ యాదవ్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రావులపల్లి మాజీ సర్పంచ్ రవీందర్ కు ముదిరాజ్ సంఘం ఘన నివాళులు



శుభోదయం ప్రతినిధి/ శంకర్‌పల్లి: శంకర్‌పల్లి మండల పరిధిలోని రావులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కిచ్చనపల్లి రవీందర్ ముదిరాజ్ నాల్గవ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ పరిధిలోని ముదిరాజ్ సంఘం ఆవరణలో ఆయన విగ్రహానికి శుక్రవారం మండల, మున్సిపల్ సంఘం నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మాజీ జెడ్పిటిసి నారాయణ మాట్లాడుతూ మాజీ సర్పంచ్ గ్రామానికి సంఘానికి చేసిన సేవలు మరువలేమన్నారు. సుధాకర్, శ్రీనివాస్, నరేష్, మల్లేష్ పాల్గొన్నారు.

# జవాన్ల కృషి తోనే ప్రజలు సుఖసంతోషాలతో ఉంటున్నారు

## అమరవీరుల స్థూపం దగ్గర

## ఘన నివాళి అర్పించిన చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిపాల్



శుభోదయం ప్రతినిధి శంకర్పల్లి: పొల్వమా ఎటాక్ లో మరణించిన అమరవీరుల ను గుర్తుచేసుకుంటూ గన్ పార్క్ దగ్గర అమరవీరుల స్తూపం దగ్గర చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోతుకూపల్లి మహిపాల్ ఘన నివాళులు అర్పించి మౌనం పాటించారు.అనంతరం మహిపాల్ మాట్లాడుతూ భారత దేశ ప్రజలు ప్రాణాలతో సుఖసంతోషాలతో జీవనం సాగిస్తున్నాం అంటే అది మన భారతదేశ జవాన్లా కృషి అని అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ భవన్ లో జరిగిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ ప్రమాణ స్వీకారానికి చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిపాల్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నమ్మకం తో పనిచేస్తుంది అని అన్నారు. పార్టీ కోసం కష్ట పడిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నాచారం గ్రామంలో మహిళ అదృశ్యం



వర్గల్, మండల్ రిపోర్టర్ విష్ణువర్దన్ రెడ్డి (శుభోదయం న్యూస్): వర్గల్ మండలం నాచారం గ్రామానికి చెందిన మహిళ ఆకుల కృష్ణవేణి అదృశ్యమైందని గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం గత నెల నాచారం గ్రామానికి చెందిన ఆకుల కృష్ణవేణి వయస్సు 27 సంవత్సరాలు కులం ముదిరాజ్ గత నెల 28- 1- 2025 రోజున ఉదయం తన కూతుర్ని తీసుకొని స్కూల్ దగ్గర వదిలి తర్వాత ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆమె భర్త ఆకుల ప్రభాకర్ ఫోన్ చేసిన స్విచ్ ఆఫ్ రావడంతో తన భార్య గురించి ఎంత వెతికినా ఆచూకీ తెలియక పోవడంతో శుక్రవారం రోజు ఆమె భర్త గౌరారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# బిసిలకు అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ బి.సిలకు 42 శాతం విద్య ఉద్యోగ రాజకీయాల్లో అమలు చేయాలి

## బిసి సంఘాల రౌండ్ టెబుల్ సమావేశం తీర్మాణం

## రామగుండం మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్– సురేష్, (శుభోదయం న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బిసిలను అనగదొక్కేందుకే కులగణన పేరుతో సర్వే చేపట్టిందని, ఈ సర్వేలో 5న్నరశాతం బిసిల జనాభా ను తగ్గించి 22 లక్షల మంది లెనట్టుగా చేసింది రెవంత్ రెడ్డి ప్రభుత్వమని కులగణన అంతా తప్పుల తడకని తెలంగాణ రాష్ట్రంలోని బిసిలకు న్యాయం జరిగేదాకా పోరాడుతామని రామగుండం మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ గారు అన్నారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారి అధ్యక్షతన బిసి కుల సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ..కాంగ్రెస్ పరిపాలనలో బిసిలకు అన్యాయం జరిగిందన్నారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కేసీఆర్ గారు బిసిలకు ఉన్నతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పని చేశారన్నారు. బిసి బంధు పథకం ద్వారా అర్దిక భరోసా కల్పించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన పై బిసిలను వ్యతికేత రావడంతో ప్రభుత్వం మళ్లి కుల గణన చేపట్టనుందన్నారు. బి.సిలకు 42 శాతం



విద్య ఉద్యోగ రాజకీయాల్లో అమలు చేయాలని బి.సి వర్గాలకు బ్యాంకు లోన్లు సబ్సిడీ లు అధాయపన్ను మినహాయింపు చేయాలని,ఓబీసీమంత్రిత్వశాఖ శాఖను కేంద్రం ప్రభుత్వం ఒక ప్రత్యేక శాఖ ఎర్పాటు చేయాలని,కార్యనిర్వాహక న్యాయ శాఖల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని, రాజ్యాంగ సవరణ చేసి 50 శాతం నిబంధన ఎత్తివేయాలని బిసి సంఘాల రౌండ్ టెబుల్ సమావేశం తీర్మాణం చేశారు.ఈసమావేశం లో కుమ్మరి సంఘం నాయకులు ఇజ్జగిరిభూమయ్య మేదరి సంఘం నాయకులు రెడ్డి భాస్కర్ పిల్లి రమేష్ రజక సంఘం కనకరాజు ముదిరాజ్ సంఘం నాయకులు సదానందం ప్రశాంత్ ముదిరాజ్ పద్మశాలి సంఘం నాయకులు గుడెల్లి రాంచెందర్ అరే కటిక కిరన్ జీ క్రిస్టియన్ నాయకులు దివాకర్ గౌడ సంఘం నాయకులు మహేందర్ కుర్మ సంఘం నాయకులు సారన్న కోమురయ్య నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మందల వెంకటేష్ పోశం పెరుక సంఘం నాయకులు దండె మల్లేష్ విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు ఎలేశ్వరం వెంకటేష్ రాజన్నల సంఘ నాయకులు జక్కుల తిరుపతి గాండ్ల సంఘ నాయకులు ఉమాశంకర్ తో పాటు నాయకులు గోపు ఐలయ్య యాదవ్ రాజయ్య బోడ్డుపల్లి శ్రీనివాస్ అచ్చే వేణు నూతి తిరుపతి నారాయణదాసు మారుతి సట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు జరుగుతున్న అన్యాయంపై రౌండ్ టేబుల్ సమావేశంలో గళం విప్పిన గౌడబిడ్డ

రామగుండం మండలం రిపోర్టర్– తిరుపతి, (శుభోదయం న్యూస్) తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కుల గణన లో బీసీలకుజరుగుతున్న అన్యాయంపై శుక్రవారం రోజున మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది, ఈ సర్వే పూర్తిగా తప్పుగా నిర్వహించారని దీనిపై మళ్లీ నిర్వహించి బీసీలకు జరుగుతున్న అన్యాయంపై గౌడ బిడ్డ వడ్లకొండ మహేందర్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ సర్వే నిర్వహించి బీసీలకు సరైన పూర్తి శాతం తెలుపాలని డిమాండ్ చేయడం జరిగింది.

# తెలంగాణ జాగృతి బొగ్గుల సాయి కృష్ణ పుట్టినరోజు వేడుకలు

## ఆశీర్వదించిన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



గోదావరిఖని టౌన్ రిపోర్టర్– సురేష్,(శుభోదయం న్యూస్) జాగృతి యువ నాయకునిమరియు టీబీజీకేఎస్ 1లైన్ 3 ఇంక్లైన్ పిట్ సెక్రటరీపుట్టినరోజును జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు మరియు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క నివాసంలో హైదరాబాదు లో అక్క చేతుల మీదుగా పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్న బొగ్గుల సాయి కృష్ణ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని జీయం కాలనీకి చెందిన బొగ్గుల సాయి కృష్ణ తెలంగాణ జాగృతి ఆవిర్భావం ఉండి చురుకైన పాత్ర పోషిస్తూ కవితక్క సైన్యములో తనొక్క సైనికుడుగా తల్లో నాలుకలాగా మెదులుతూ ఆప్యాయంగా తమ్ముడు అనిపలకరిస్తూ జాగృతి జిల్లా నాయకుడు బొగ్గుల సాయి ఈరోజు తన అనుచర వర్గం తోటి హైదరాబాదుకు బయలుదేరి కవితక్క ఆశీస్సులు తీసుకొని కవితక్క చేతుల మీదుగా తన పుట్టినరోజును కేకు కట్ కట్ చేసి శాలువాతో సత్కరించు కున్నాడు కవితక్కతను ఆశీర్వదిస్తూ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆశీర్వదించినారు.ఈకార్యక్రమంలో జాగృతి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు తోట హరీష్ గౌడ్ జాగృతి యువ నాయకుడు మున్నా మరియు తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదలను మరో లగచర్లగా మార్చకండి

# తక్షణమే ప్యారా నగర్ డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని రద్దు చేయండి

## మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు



గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): గుమ్మడిదలను మరో లగచర్లగా మార్చవద్దని.. ప్రజల నిర్ణయాన్ని గౌరవించి తక్షణమే డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని రద్దు చేయాలని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. గుమ్మడిదల మండలంలో డంపింగ్ యార్డు ఏర్పాటును వ్యతిరేకిస్తూ రైతు జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన నిరసనకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మద్దతు తెలిపారు. ఆయనతోపాటు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు చింతా ప్రభాకర్ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు పాల్గొన్నారు .ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. డంపింగ్ యార్డు వల్ల ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తుంది. గుమ్మడిదల రైతులు బంగారం వంటి



పంటలు పండిస్తారు. వారి భూములను మరో లగచర్లగా మార్చవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను పక్కన పెట్టి దుర్మార్గంగా వ్యవహరిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమర్జెన్సీ తరహా పాలన అమలు చేస్తున్నారని విమర్శించారు. వందలాది స్థానికులను అన్యాయంగా అరెస్ట్ చేస్తూ, రాత్రికి రాత్రి పనులు మొదలు పెట్టడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతుల కోరిక మేరకు డంపింగ్ యార్డు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎయిర్ ఫోర్స్ అధికారులు సైతం ఇక్కడ డంపింగ్ యార్డు వద్దని జిల్లా కలెక్టర్కు తెలియజేశారని. హైకోర్టు కూడా రెండు సార్లు పనులు ఆపాలని చెప్పినప్పటికీ, ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు అసెంబ్లీ వేదికగా ఈ సమస్యపై పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల నిర్ణయాన్ని గౌరవించి డంపింగ్ యార్డు ఏర్పాటును తక్షణమే రద్దు చేయాలి. లేదంటే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు చిమ్ముల జైపాల్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి, కొలాన్ బాల్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, రాజేష్ నరసింహారెడ్డి మద్దుల బాల్ రెడ్డి సంతోష్ రెడ్డి, సదానంద రెడ్డి ముదిరాజ్ సంఘం నాయకులు జేఏసీ నాయకులు, రైతు సంఘాల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహంకాళి స్వామి పుట్టిన రోజు వేడుకలు

## మహంకాళి సోదర, మిత్ర బృందం ఆధ్వర్యంలో




రామగుండం మండలం రిపోర్టర్– తిరుపతి, (శుభోదయం న్యూస్) కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి జన్మదిన వేడుకలను సోదర, మిత్ర బృందం ఆధ్వర్యంలో ఘనంగా ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మిడిదొడ్డి ప్రవీణ్ ఆధ్వర్యంలో గోదావరిఖని స్టేడియం వద్ద గల అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కుదుదుల శివ ఆధ్వర్యంలో పాకెట్ మనీ, స్వీట్ల పంపిణీతోపాటు అన్నదానం చేపట్టారు. మహంకాళి స్వామి సోదర బృందం శ్రీకాంత్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా ఎన్టీపీసీ సాయి సేవా సమితిలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా సీనియర్ పాత్రికేయుడు, స్వచ్ఛంద, అభిమాన సంఘాల సలహాదారుడు దయానంద్ గాంధీ, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పాత్రికేయుడు కాంపల్లి సతీష్ హాజరై కేక్ కట్ చేసి మాట్లాడారు. మహంకాళి స్వామి ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘం నాయకునిగా విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తూ అంచెలంచెలుగా



ఎదుగుతూ కార్పొరేటర్‌గా, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో నిరంతరం ముందుంటారని, రాజకీయంగానే కాకుండా మానవ సేవే మాధవ సేవగా భావించి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు ఎన్నో చేస్తున్నారని, రామగుండం శాసన సభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేసే అభివృద్ధి కార్యక్రమాల్లో నిరంతరం ముందుంటూ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో తనవంతు పాత్ర పోషిస్తారని, జనహృదయ నేతగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని అన్నారు. మహంకాళి స్వామి అంటే రామగుండం నియోజక వర్గంలో రాజకీయ పార్టీలకు, కుల సంఘాలకు, స్వచ్ఛంద సంఘాలకు ప్రజలందరితో కలిసి పోయి అందరి వాడిలా ఉంటాడని, మహంకాళి స్వామిపై భగవంతుని ఆశీస్సులతోపాటు ప్రజల ఆశీస్సులు ఉంటాయని, భవిష్యత్‌లో మహంకాళి స్వామి అత్యున్నత స్థానంకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, మహంకాళి సోదర బృందం నాయకులు ముస్తాఫా, పాతపల్లి ఎల్లయ్య, తిరుపతి గౌడ్, లచ్చన్న, గట్ల రమేష్, గడ్డం శ్రీనివాస్, అజయ్ సింగ్, శనిగరపు హరీష్, సురేష్, శ్రీకాంత్, సూర్య, సాంబమూర్తి, చుక్కల శ్రీనివాస్, సురేష్, దూళికట్ట సతీష్, చిరంజీవి, అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

## సీబిఐటీలో "పోలార్‌ఎక్స్5ఎస్ స్కింటిలేషన్ మానిటరింగ్ రిసీవర్ ఫర్ అడ్వాన్స్డ్ రీసెర్చ్" ఉపయోగంపై రెండు రోజుల వర్క్‌షాప్



హైదరాబాద్, శుభోదయం న్యూస్ : చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబిఐటీ)లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సైన్స్ (ఏఐడీఎస్) విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో "పోలార్‌ఎక్స్5ఎస్ స్కింటిలేషన్ మానిటరింగ్ రిసీవర్ ఫర్ అడ్వాన్స్డ్ రీసెర్చ్" ఉపయోగంపై రెండు రోజుల వర్క్‌షాప్ డిఎస్టీ-ఎస్ఇఆర్బీ సైంటిఫిక్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (ఎస్ఎస్ఆర్) ప్రోగ్రామ్ క్రింద ఫిబ్రవరి 14నాడు ప్రారంభమైంది. ఈ వర్క్‌షాప్‌లో 40 మంది ప్రతినిధులు వివిధ ఉన్నత విద్యా సంస్థల నుండి పాల్గొన్నారు. సమావేశానికి విచ్చేసిన అతిథులు సీబిఐటీ నావిగేషన్ ల్యాబ్‌లను సందర్శించి, నావిగేషన్ పరికరాలను ప్రశంసించారు. ఈ వర్క్‌షాప్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. ఎం. చక్రవర్తి, సైంటిస్ట్–హెచ్, డీఎల్ఆర్ఎల్, డీఆర్డీఓ, హైదరాబాద్ మాట్లాడుతూ జీఎన్ఎస్ఎస్ (జీఎన్ఎస్ఎస్) ఆధునిక సాంకేతికతల్లో సంయుక్త పరిశోధన ప్రాముఖ్యత గురించి వివరించారు. అతిథి గౌరవంగా విచ్చేసిన శ్రీ. ఎం. కన్నన్, సైంటిస్ట్–జి, ఆర్సీఐ, డీఆర్డీఓ, హైదరాబాద్ మాట్లాడుతూ జీఎన్ఎస్ఎస్ లో కీలక పరిశోధన అంశాలు, ముఖ్యంగా యాంటీ జ్యామింగ్ యాంటెనా రూపకల్పన మరియు స్పూఫింగ్ టెక్నిక్స్ గురించి వివరించారు. సీబిఐటీ ఆర్‌ఈ డైరెక్టర్ డా. పి. రవీందర్ రెడ్డి సీబిఐటీ యొక్క ప్రొఫైల్‌ను వివరించి, ఆర్టిఫిషియల్ హార్ట్ ప్రాజెక్ట్ ప్రాముఖ్యత గురించి చర్చించారు. వర్క్‌షాప్ చైర్ మరియు ఆర్‌డీ సలహాదారు డా. ఎ.డి. శర్మ ఈ కార్యక్రమం లక్ష్యాలను వివరిస్తూ, పోలార్‌ఎక్స్5ఎస్ వంటి అత్యాధునిక పరికరాలపై శిక్షణ పరిజ్ఞానం పంచుకునేందుకు ఎస్ఎస్ఆర్ ప్రోగ్రామ్ ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ఈసీఈ విభాగాధిపతి డా. కె. వసంత్ ఈసీఈ ఏఐడీఎస్ విభాగాల గురించి వివరించారు. ఈ ప్రాజెక్ట్‌లో డా. ఎ.డి. శర్మ ప్రధాన పరిశోధకుడు (ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్) వర్క్‌షాప్ చైర్ గా వ్యవహరిస్తున్నారు. డా. డి.ఎల్. శ్రీనివాస రెడ్డి (అసోసియేట్ ప్రొఫెసర్, ఏఐడీఎస్) డా. కృష్ణ రెడ్డి (ఆర్‌డీ డైరెక్టర్) సహ పరిశోధకులు (కో–ఇన్వెస్టిగేటర్స్) వర్క్‌షాప్ కో–చైర్స్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## ప్రొఫెసర్ సి. వి. నరసింహులు, సీబిఐటీ ప్రిన్సిపల్ కి ఐఎస్ టిఈ, న్యూ ఢిల్లీ నుంచి నేషనల్ బెస్ట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ అవార్డ్



హైదరాబాద్, శుభోదయం న్యూస్ : చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబిఐటీ) ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి. వి. నరసింహులు గారు, 2024 ఐఎస్ టిఈ నేషనల్ బెస్ట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ అవార్డ్‌ను అందుకున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు 2025 ఫిబ్రవరి 14న, పంజాబ్‌లోని రూప్‌నగర్‌లో ఉన్న లామ్రిన్ టెక్ స్కిల్ యూనివర్సిటీలో జరిగిన 54వ ఐఎస్ టిఈ నేషనల్ అన్నువల్ కన్వెన్షన్ సందర్భంగా, ఎఐసిటిఈ చైర్మన్ ప్రొఫెసర్ టి. జి. సీతారామ్ గారి చేతుల మీదుగా ప్రదానం చేయబడింది. ఈ పురస్కారం సీబిఐటీలో నవీన విద్యా విధానాలు, పరిశోధనాభివృద్ధి, విద్యార్థుల శిక్షణ, సాంకేతికతల పెంపుదల వంటి రంగాల్లో ప్రొఫెసర్ నరసింహులు గారి విశేషమైన కృషికి గుర్తింపుగా ఇవ్వబడింది. ఈ గౌరవనీయమైన అవార్డును అందుకున్నందుకు సీబిఐటీ విద్యా సముదాయం, అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## అంతర్జాతీయ సదస్సు: విద్యా రూపాంతరీకరణ: భారత్‌లో ఇ-లెర్నింగ్ ప్లాట్‌ఫార్మ్‌ల ప్రభావాన్ని అన్వేషించడం - విజన్ విక్సిట్ భారత్ ఏ2047



హైదరాబాద్, శుభోదయం న్యూస్ : "అంతర్జాతీయ సదస్సు: విద్యా రూపాంతరీకరణ: భారత్‌లో ఇ-లెర్నింగ్ ప్లాట్‌ఫార్మ్‌ల ప్రభావాన్ని అన్వేషించడం – విజన్ విక్సిట్ భారత్ ఏ2047" అంతర్జాతీయ సదస్సు ఈ ప్రతిష్ఠాత్మక సదస్సును ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ , న్యూఢిల్లీ స్పాన్సర్ చేస్తోంది మరియు స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ మరియు మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ సదస్సు యొక్క ప్రధాన లక్ష్యం భారత్‌లో విద్యా భవిష్యత్తును రూపొందించడంలో ఇ–లెర్నింగ్ ప్లాట్‌ఫార్మ్‌ల పరివర్తనాత్మక పాత్రను అన్వేషించడం, ఇది విజన్ విక్సిట్ భారత్ ఏ2047 ప్రణాళికతో సమలేఖనం చేయబడింది. ఈ కార్యక్రమంలో దేశంలోని ప్రముఖ అకాడెమిక్‌లు, పరిశోధకులు మరియు పరిశ్రమ నిపుణులు పాల్గొన్నారు. వారు భారతదేశంలో డిజిటల్ లెర్నింగ్ యొక్క తాజా అభివృద్ధులు, సవాళ్లు మరియు భవిష్యత్ అవకాశాలను చర్చించారు. ప్రారంభ సెషన్‌లో ప్రముఖ అతిథులు, కీనోట్ స్పీకర్లు మరియు అకాడెమిక్ నాయకులు హాజరయ్యారు. వారు టెక్నాలజీ–ఆధారిత విద్య, డిజిటల్ సమ్మేళనం మరియు పురోగామి మరియు జ్ఞాన–ఆధారిత సమాజం కోసం విధాన ఫ్రేమ్‌వర్క్‌ల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా, ఎస్ఎంఎస్ విభాగ ప్రముఖులు డాక్టర్ ఎస్. సరసతి, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఆర్.పి. చౌదరి మరియు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ టి. ఎస్. పూర్ణ చంద్రిక ఈ సదస్సు యొక్క లక్ష్యాలను వివరించారు.కీనోట్ ఉపన్యాసాన్ని మస్కట్‌లోని మజాన్ విశ్వవిద్యాలయం యొక్క డైరెక్టర్ ఆఫ్ స్టడీస్, ప్రొఫెసర్ ఎహ్సాన్ రస్సాయి అందించారు. వారు విద్యా భవిష్యత్తును రూపొందించడంలో ఇ–లెర్నింగ్ ప్లాట్‌ఫార్మ్‌ల పరివర్తనాత్మక పాత్రను హైలైట్ చేశారు. విజన్ విక్సిట్ భారత్ ఏ2047 యొక్క లక్ష్యాలను సాధించడానికి టెక్నాలజీ–ఆధారిత బోధనా పద్ధతులు, డిజిటల్ ప్రాప్యత మరియు ఆవిష్కరణాత్మక అభ్యాస మోడల్‌ల అవసరాన్ని వారు నొక్కి చెప్పారు. గెస్ట్ ఆఫ్ హానర్, డాక్టర్ పి. అమ్మాని, ప్రొఫెసర్ హెడ్, నిక్మార్ యూనివర్సిటీ ఆఫ్ కన్స్ట్రక్షన్ స్టడీస్, సమావేశానికి హాజరై ప్రొఫెషనల్ మరియు టెక్నికల్ విద్యలో డిజిటల్ లెర్నింగ్ ఇంటిగ్రేషన్ గురించి మాట్లాడారు. నూతన యుగ విద్యా సాంకేతికతలకు అనుగుణంగా మారడం మరియు నైపుణ్య అభివృద్ధి, పరిశ్రమ సిద్ధత మరియు జీవితాంతం అభ్యసనంలో వాటి పాత్రను ఆమె నొక్కి చెప్పారు. ఈ సదస్సు భారతదేశంలో డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌ల ద్వారా విద్యా విప్లవానికి దోహదపడే విద్వత్తైన చర్చలు, ఆవిష్కరణాత్మక పరిశోధన ప్రదర్శనలు మరియు సహకార పథకాలకు ఒక వేదికగా నిలుస్తుంది.

## బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో పుల్వామా అమర జవాన్లకు అశ్రునివాళి




రామగుండం మండలం రిపోర్టర్– తిరుపతి, (శుభోదయం న్యూస్) శుక్రవారం రోజున తెలంగాణ చౌక్ 8 ఇంక్లైన్ కాలనీలో పుల్వామా దాడిలో వీర మరణం పొందిన వీర సైనికులకు బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. పట్టణ అధ్యక్షులు తిరుపతి మాట్లాడుతూ మీ మరణం వృథా పోదు మీ త్యాగం ఈ నేల మరవదు. మన భద్రతా దళాలు చూపించిన ధైర్యసాహసాలు, వారి తెగువ తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని కొనియాడారు కార్యక్రమంలో బజరంగ్ దళ్ పట్టణ నాయకులు ఆగోజి శివసాయి,రమంచ తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్, శ్రావణ్ కుమార్, అఖిల్ నిఖిల్, శశాంక్, సాయికుమార్, మహేష్,సుధాకర్, వంశీ, చందు, రవితేజ, అనిల్ కుమార్,నవీన్ మణికంత, సాయి ప్రసాద్, జితేంద్ర కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలలో పాల్గొన్న ఇంచార్జి దద్దాల



కనిగిరి రిపోర్టర్ జి.ప్రసాదరావు (శుభోదయం న్యూస్): సిఎస్ పురం మండలంలోని ఏ కొత్తపల్లి గ్రామానికి చెందిన షేక్ నాగుర్ వలి,బీబీ దంపతుల కుమారుడు షేక్ బాషా వివాహ వేడుకలలో పాల్గొని ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్‌ఈ వివాహ వేడుకలలో వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జున రెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, సిహెచ్ రాధాకృష్ణారెడ్డి, సిద్దు రమణారెడ్డి, కమ్మనేతి వెంకటేశ్వర్లు, పాలుగుళ్ల రత్నారెడ్డి, అద్దంకి రమణయ్య, పెరుగు సుబ్బారామయ్య, షేక్ గౌస్, షేక్ రజాక్, పాలుగుళ్ల నామాల్ రెడ్డి, జాజుల తిరిపాలు, దుద్దెల వెంగలరావు, యంబడి ప్రవీణ్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పల్నాటి భాస్కర్ రెడ్డి,శ్యామల సాంబిరెడ్డి,మడతల వెంకటేశ్వర రెడ్డి,ఈర్ల శ్రీను, దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి తదితరులు పాల్గొని నూతన వరుడు షేక్ బాషా ను ఆశీర్వదించారు...

## దామోదర్ సంజీవయ్య (ఫిబ్రవరి 14,1921 - మే 8, 1972) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రి



ఉమ్మడి ,అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్) : దామోదర్ సంజీవయ్య (ఫిబ్రవరి 14,1921 – మే 8, 1972) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రి. సంయుక్త మద్రాసు రాష్ట్రములో, ఆంధ్ర రాష్ట్రములో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో, కేంద్ర ప్రభుత్వములో అనేక మార్లు మంత్రి పదవిని నిర్వహించాడు. రెండుసార్లు అఖిల భారత కాంగ్రేస్ కమిటీ అధ్యక్షుడు అవడము కూడా ఈయన ప్రత్యేకతల్లో ఒకటి. ఈయన కాంగ్రేసు పార్టీ తొలి దళిత అధ్యక్షుడు కూడా. 38 సంవత్సరాల పిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన ఘనత ఈయనకే దక్కింది. అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఆయన గురించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో రాము నాయక్, సెక్రెటరీ అనిల్ కుమార్, కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్లు దామోదర్ సంజీవయ్య జయంతోత్సవం చేసుకోవడం జరిగింది.

## ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ప్రభుత్వమే విజయం సాధిస్తుంది

### మంత్రి సత్య కుమార్ యాదవ్



సత్యసాయి జిల్లా బ్యూరో వై. పోతులయ్య (శుభోదయం న్యూస్ ) : ప్రజల కు ఇచ్చిన హామీలు నెరవేర్చే ప్రభుత్వమే విజయం సాధిస్తుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు.ధర్మవరం పట్టణం మార్కెట్ యాడ్ వద్ద బిజెపి నాయకులు ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులు మండల అధ్యక్షుల ఆత్మీయ అభినందన సభలో ముఖ్యఅతిథిగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్, బిజెపి నాయకులు త్రిపుర రిసార్ట్ వ్యవస్థాపకులు గోపీనాథ్, మహిళ నాయకురాలు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ ఒక్కసారే కాదు రెండు రాష్ట్రాల్లో రెండుసార్లు గెలిచిన చోట్ల అనేకంగా ఉన్నాయి మూడుసార్లు గెలిచిన రాష్ట్రాల్లో గోవా, హర్యానా గెలవడం జరిగింది .అని అదేవిధంగా నాలుగుసార్లు గెలిచిన రాష్ట్రాలు కూడా ఉన్నాయి అని అలాగే మధ్యప్రదేశ్లో అయితే ఐదుసార్లు వరుసగా గెలవడం జరిగిందని మంత్రి గుర్తు చేశారు. అదేవిధంగా గుజరాత్ రాష్ట్రంలో వరుసగా ఏడుసార్లు బిజెపి ప్రభుత్వం ఏర్పడిందని ఏ పార్టీ అయినా కూడా అధికారం లోకి వచ్చిన తర్వాత ఆ రాష్ట్రంలో ప్రజల్లో మార్పు తీసుకురావాలి ప్రజలకు జీవన ప్రణాళికలు పెంచాలి అనేక పథకాలు తీసుకువచ్చి ఆ సంక్షేమ పథకాలు ద్వారా జీవన ప్రణాళిక పెంచే విధంగా ప్రయత్నం చేయాలని ఇవన్నీ కాకుండా మౌలిక సదుపాయాలు తో పాటు రహదారులు నిర్మించాల్సి ఉంది అదేవిధంగా విద్యార్థులకు చదువుకోవడానికి కళాశాలలు నిర్మించాల్సి ఉంది ఉద్యోగాల కోసం పరిశ్రమలు తీసుకురావాల్సి ఉంది రైతులకు సాగు నీరు అందించాల్సి ఉంది ,పేద ప్రజలకు ఇల్లు నిర్మించాల్సి ఉంది, ప్రతి ఇంటికి సురక్షితమైన నీరు అందించాల్సి అవసరం ఎంతైనా ఉంది అని అదేవిధంగా ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాల్సి ఉందని, అదేవిధంగా పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాల్సి ఉంది అవన్నీ చేసినప్పుడు మాత్రమే ప్రజలు ఏ ప్రభుత్వానికైనా పట్టం కడతారని తెలిపారు. ఏ పార్టీ అయినా ప్రజలను ఒక్కసారి మోసం చేయొచ్చు కానీ ఏ ప్రభుత్వానికైనా మళ్లీ మళ్లీ పట్టం కట్టాలంటే ఇచ్చిన హామీలు నెరవేర్చుకుంటూ ప్రజల మనోభావాలకు అనుగుణంగా నడుచుకుంటేనే ఏ పార్టీ అయినా అధికారంలోకి వస్తుందని చెప్పడానికి ఉదాహరణకి భారతీయ జనతా పార్టీ మాత్రమే ఒక్కసారి కాదు రెండుసార్లు కాదు వరుసగా ఏడుసార్లు అనేకచోట్ల గెలిచిందని మంత్రి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది,సత్య సాయి జిల్లా అధ్యక్షులు జి ఎం శేఖర్,విష్ణువర్ధన్ రెడ్డి,ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింక



చంద్రశేఖర,రూరల్ అధ్యక్షులు గోట్లురు చంద్ర, తాడిమర్రి మండల అధ్యక్షుడు దేవర రాము, బత్తలపల్లి అధ్యక్షుడు ఆకులేటి భాస్కర, ఉత్తంకుమార్ రెడ్డి, బిజెపి నాయకురాలు లీలావతి,డోల రాజారెడ్డి,కోటి బాబు, అంబటి సతీష్,సాకె ఓబులేష్, జింక రామాంజనేయులు, బోయ పెద్దలింగమయ్య బ్రదర్స్, బిజెపి నాయకులు కృష్ణాపురం జమీర్ అహ్మద్,అంగజల రాజు, బిజెపి మహిళా నాయకురాలు, మరియు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాడు అధికారమదంతో వైసిపి నేతలు చేసిన పాపాలకు నేడు శిక్ష అనుభవిస్తున్నారు



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ – నారాయణ (శుభోదయం న్యూస్): అధికార మదంతో నాడు వైసీపీ నేతలు చేసిన అరాచకాలు అక్రమాలు దౌర్జన్యాలు, పాపాలకు నేడు శిక్ష అనుభవిస్తున్నారని, ఇవి కక్ష సాధింపులు ఎలా అవుతాయని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ధ్వజమెత్తారు. ఈ మేరకు శుక్రవారం నాడు ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ..నాడు వైసీపీ నాయకుల బరితెగింపు రాజకీయాలకు నేడు మూల్యం చెల్లించుకుంటున్నారు. అరాచకాలు చేసి అరెస్టులు చేస్తే మొసలి కన్నీరు కారిస్తే అబద్ధాలు నిజాలైపోవు. నాడు గన్నవరం ఎమ్మెల్యేగా వంశీ చేసిన అరాచకాలు, అక్రమాలు అన్ని ఇన్ని కావు. వంశీ గన్నవరం టిడిపి కార్యాలయం పై పట్టపగలు రౌడీ మూకల్ని పంపి దాడి చేయించి మా నేతల వాహనాలు తగులబెట్టింది దేశం మొత్తం చూసింది. కానీ ఇది తాటిపర్తి చంద్రశేఖర్ కి కనిపించకపోవడం విడ్డూరం. చంద్రశేఖర్ కి విషయ పరిజ్ఞానం తక్కువ, వితండవాదం ఎక్కువ. మైక్ ముందు ఉంది కదా ఇష్టానుసారం మాట్లాడితే ప్రజలు చూస్తూ ఊరుకోరు. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ కిడ్నాప్లు, బెదిరింపులకు పాల్పడితే అరెస్టు చేయరా ? జగన్ రెడ్డి పాలనలో వ్యవస్థలన్నీ కుప్పకూలాయి. రాష్ట్రంలోని సహజ వనరుల లూటీ చేసి ప్రజలను దోచుకున్నారు. ప్రభుత్వ భూములను,ప్రజల ఆస్తుల్ని సైతం కొట్టేశారు.వైసీపీ హయాంలో పుల్లలచెరువు మండలం సిద్దినపాలెంలో సుబ్బయ్య అనే వైసిపి నాయకుడు ఏకంగా గ్రామాన్ని తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకుని తాకట్టు పెట్టి బ్యాంకుల్లో రుణాలు తీసుకున్నాడు. దీన్ని ప్రశ్నించిన వారిని గ్రామం నుంచి వెలివేసాడు. ఇలాంటి వ్యక్తిని అరెస్ట్ చేయకుండా సన్మానాలు చేస్తారా ? ఇలాంటి కబ్జా కోరులు, రౌడీ మూకల్ని వెనకేసుకురావడానికి చంద్రశేఖర్ కి సిగ్గనిపించడం లేదా? తప్పు చేసిన వారిని అరెస్ట్ చేస్తే కులం అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తారా? వైసిపి పాలనా కాలంలో అధికార మదంతో చేసిన ప్రతి అహంకారపూరిత చర్యలకు తప్పక మూల్యం చెల్లించుకుంటారు. తప్పు చేసిన వారెవరు తప్పించుకోలేరని ఎరిక్షన్ బాబు అన్నారు.

## ఆదం భరత్ కుమార్ ఘనంగా జరుపుకున్న జన్మదిన వేడుకలు

### జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొమ్మాటి శివకుమార్ దంపతులు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,( శుభోదయం న్యూస్): సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, ఆదం భరత్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ దొమ్మాటి శివకుమార్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదం భరత్ కుమార్ కి నిండు నూరేళ్లు భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఆదం కుటుంబం ప్రజలకు అండగా ఉంటూ, ఏ ఆపద ఉన్న మేమున్నామంటూ ముందుకు వచ్చే ఆదం కుటుంబం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క



కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మరియు బోయిన్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆమెర్, అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షులు గణేష్ యాదవ్, సంతోష్ యాదవ్, శ్రీనివాస్, శాంతినగర్ కిరణ్, జగదీష్, వెంకట్, కోటి,





ఉపేందర్, విజయ్ కుమార్, గణేష్, రవి, అబ్దుల్ నిస్సార్, జయరాజ్, రాజ రామ్, భూపతి హరి, సేవాదళ్ రామ లీలా, దొమ్మాటి నాగమణి, వరలక్ష్మి, హమీద్, ముజ్జు, ఆరిఫ్, అరుణ్ కుమార్, రవికుమార్, హరికృష్ణ, వెంకటేష్ ముదిరాజ్, మహేష్, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 19 లేదా 20న ఢిల్లీ సిఎం ప్రమాణ స్వీకారం



న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం ఈ నెల 19న లేదా 20న ఉంటుందని భారతీయ జనతా పార్టీ (బిజెపి) వర్గాలు సూచించాయి. ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు క్రితం వారం విడుదలైన విషయం విదితమే. బిజెపి గెలిచినా ముఖ్యమంత్రి ఎవరు అనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఫ్రాన్స్, అమెరికా దేశాల పర్యటన ముగించుకుని ప్రధాని నరేంద్ర మోడీ భారత్‌కు తిరుగు పయనం అయ్యారు. ఈ క్రమంలో సోమ, మంగళవారాల్లో (17, 18 తేదీల్లో) బిజెపి శాసనసభ పక్షం సభ్యులు సమావేశం కానున్నారని తెలుస్తోంది. ఈ భేటీకి ప్రధాని మోడీ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా సహా పలువురు కీలక నేతలు హాజరు కానున్నారు. ఈ సమావేశం అనంతరం కొత్త ముఖ్యమంత్రి ఎవరు అనేది స్పష్టం కానున్నది.

### 15 మందితోస్వల్ప జాబితా

ఎన్నికల్లో గెలిచిన 48 మంది ఎంఎల్‌ఎలలో 15 మందితో బిజెపి అధిష్ఠానం ఒక జాబితా రూపొందించింది. వారిలో తొమ్మిది మందిని ముఖ్యమంత్రి, స్పీకర్, క్యాబినెట్ స్థానాలకు పార్టీ ఎంపిక చేయనున్నది. ఢిల్లీ ముఖ్యమంత్రి రేసులో అర్వింద్ కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మ, సతీశ్ ఉపాధ్యాయ్, విజయేందర్ గుప్తా, ఆశిష్ సూద్, పవన్ వర్మ వంటి పలువురు నేతల పేర్లు వినిపిస్తున్నాయి. పూర్వాంచల్ నేపథ్యం కలిగిన ఎంఎల్ఎ, సిక్కు లేదా మహిళను కూడా పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు సూచించాయి.

## సెక్రటేరియట్‌లో ఊడిన పెచ్చులు..

### మంత్రి కోమటిరెడ్డి కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్: తెలంగాణ సెక్రటేరియట్‌లోసీఎం చాంబర్ పక్కన పెచ్చులు ఊడిన ఘటనపై రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. ఈ విషయమై శుక్రవారం(ఫిబ్రవరి14) కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. రెయిలింగ్ ఊడిన ఘటనపై విచారణ చేయాలని ఆర్‌అండ్‌బీ ప్రిన్సిపల్ సెక్రెటరీని ఆదేశించినట్లు తెలిపారు. విచారణ నివేదిక వచ్చాక అసలు విషయం ఏంటనేది తెలియజేస్తాం.ప్రభుత్వానికి రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్‌ఆర్‌ఆర్) లాంటి ప్రధానమైన పనులు చాలా ఉన్నాయి.పెచ్చులు ఊడటం చిన్న విషయం..ఆ అంశాన్ని అధికారులు చూసుకుంటారు'అని కోమటిరెడ్డి పేర్కొన్నారు. కాగా, ఇటీవల తెలంగాణ సచివాలయంలో పీవోపీ పార్టిషన్ స్వల్పంగా కూలింది. పెచ్చులు ఊడిపడ్డాయి. సీఎం ఛాంబర్ అంతస్తులో పెచ్చులు ఒక్కసారిగా ఊడిపడి కింద ఉన్న రామగుండం మార్కెట్ కమిటీ ఛైర్మన్ కారుపై పడ్డాయి. కారులో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. పెచ్చులు ఊడిపడడంతో ఉద్యోగులు ఆందోళన చెందారు. పీఓపీ పెచ్చులు ఊడి పడటంతో అధికారులు, భద్రతా సిబ్బంది అప్రమత్తం అయ్యారు. ఇటీవలే కొత్తగా నిర్మించిన తెలంగాణ సచివాలయం పీఓపీ కూలడం చర్చనీయాంశంగా మారింది. సచివాలయ నిర్మాణ లోపాలపై చర్చ జరుగుతోంది.

## నేను బీజేపీకి అవసరం లేదనుకుంటా?



హైదరాబాద్: తెలంగాణ బీజేపీలో నేతల మధ్య కోల్డ్‌వార్ నడుస్తోంది. బీజేపీ హైకమాండ్ నిర్ణయంపై ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీపై అసంతృప్తిగా ఉన్నారు. ఈ క్రమంలోనే పార్టీలో వేధింపులు భరించలేకపోతున్నానని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో, బీజేపీలో అంతర్గత విభేదాలు చర్చనీయాంశంగా మారింది. తాజాగా బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఓ వీడియోలో మాట్లాడారు. ఈ సందర్భంగా రాజాసింగ్.. పార్టీలో వేధింపులు భరించలేకపోతున్నాను. దీని కంటే బయటికి వెళ్లడమే కరెక్ట్ అనుకుంటా. గోల్కొండ జిల్లా అధ్యక్ష పదవిని ఎస్సీ లేదా బీసీ వ్యక్తికి ఇవ్వాలని నేను సూచించాను. నేను చెప్పిన పేరు కాకుండా వేరే పేరు ఇవ్వడం ఏంటి?. కానీ, ఎంఐఎం పార్టీతో తిరిగే నాయకుడికి ఇచ్చారు. పార్టీకి నా అవసరం లేదనుకుంటా?. ముందు ముందు ఏమవుతుందో చూద్దాం. తెలంగాణలో బీజేపీ ఎప్పుడో అధికారంలోకి రావాల్సింది. కానీ, ఇలాంటి రిటైరైన వ్యక్తులు పార్టీలో ఉంటే బీజేపీ ఇక్కడ ఎప్పటికీ అధికారంలోకి రాదు. పార్టీ ఎమ్మెల్యే సూచించిన వ్యక్తికే జిల్లా అధ్యక్ష పదవి ఇస్తారు. తన సూచనను ఎందుకు పక్కన పెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక, ఇదే సమయంలో.. ఈ విషయాన్ని పార్టీలోని ఓ కీలక నేతకు ఫోన్ చేసి అడిగితే తనకు తెలియదని సమాధానమిచ్చారు. దీనిని బట్టి చూస్తే పార్టీలో తనపై కుట్ర జరుగుతోందని అర్థం అవుతుందంటూ రాజాసింగ్ వివరించారు. తాను ఇప్పటివరకు బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎంతో యుద్ధం చేస్తూ వచ్చానని, కానీ, సొంత పార్టీలోనూ యుద్ధం చేయాల్సి రావడం దురదృష్టకరమని పేర్కొన్నారు. 2014లో తాను పార్టీలో చేరానని, అప్పటి నుంచి వేధింపులు భరిస్తూనే ఉన్నానని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీకి తానుఅవసరం లేదని,వెళ్లిపోవాలని చెబితే ఇప్పటికిప్పుడు వెళ్లిపోయేందుకుసిద్ధంగా ఉన్నానని చెప్పారు.

## విమానంలో సీటు వివాదం.. డీఎంకే ఎంపీ-అన్నామలై



చెన్నై:తమిళనాడులో ఎయిర్‌ఇండియా విమానంలో సీటుపై రాజకీయం వేడెక్కింది. విమాన సీటు విషయంలో డీఎంకే,బీజేపీ మధ్య విమర్శల బాణాలు దూసుకెళ్లాయి. డీఎంకే ఎంపీ తంగపాండియన్ ఢిల్లీ నుంచి ఎయిర్‌ఇండియా విమానంలో చెన్నై రావాల్సి ఉంది. అయితే ఎయిర్ ఇండియా వారు ఆమె బిజినెస్ క్లాసు సీటును రద్దు చేసి ఎకానమి సీటు కేటాయించారు. ఈ వ్యవహారంపై ఎంపీ తంగపాండియన్ ఎక్స్(ట్విటర్)లో ఒక పోస్టు పెట్టారు. ఒక ఎంపీకే విమానంలో ఇలాంటి పరిస్థితి ఎదురైతే సామాన్యుల పరిస్థితేంటని ప్రశ్నించారు. తన విమాన టికెట్ తరగతిని ఎలా తగ్గిస్తారని ట్వీట్‌లో నిలదీశారు. దీనికి తమిళనాడు బీజేపీ నేత అన్నామలై స్పందించారు. ఎంపీ తంగపాండియన్‌కు అలా జరగాల్సింది కాదని అంటూనే ఆమెపై విమర్శలు గుప్పించారు. కేవలం విమానంలో టికెట్ తరగతిని తగ్గిస్తేనే ఇంత బాధపడుతున్నారు..డీఎంకే పాలనలో ప్రజల స్థాయి తగ్గిపోయిందని గుర్తుచేశారు. ఒక ఎంపీని నా పరిస్థితే ఇలా ఉంటే అని మాట్లాడడం మీ అధికార దర్పాన్ని, సంపన్న వర్గాల మనస్తత్వాన్ని సూచిస్తోందని మరో 'ఎక్స్' పోస్టులో ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# 'సుప్రీం' బోనులో ఈసీ




ఎన్నికల షెడ్యూల్ ప్రకటన సందర్భాల్లో తప్ప వినబడని ఎన్నికల సంఘం(ఈసీ) పేరు ఇటీవలి కాలంలో తరచు వార్తల్లోకెక్కుతోంది. ఎన్నికల నోటిఫికేషన్ మొదలుకొని ప్రచారం వరకూ... ఆ తర్వాత ఎన్నికల్లో పోలైన వోట్ల శాతం, వాటి లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకూ అన్ని దశల్లోనూ ఈసీపై నిందలు తప్పటం లేదు. తాజాగా ప్రజాతంత్ర సంస్కరణల సంఘం (ఏడీఆర్) దాఖలు చేసిన పిటిషన్‌ను మంగళవారం విచారిస్తున్న సందర్భంగా ఈవీఎంల పరిశీలన ప్రక్రియ అమల వుతుండగా వాటి డేటాను తొలగించవద్దని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించాల్సి వచ్చింది. నిరుడు ఏప్రిల్‌లో ఈ విషయమై ఇచ్చిన ఆదేశాలను సరిగా అర్థం చేసుకుని, సక్రమంగా పాటిస్తే ఇలా చెప్పించుకోవాల్సిన స్థితి ఈసీకి ఉండేది కాదు. ఈవీఎంలనూ, దానికి అనుసంధానించి వుండే ఇతర యూనిట్లనూ భద్రపరిచే విషయమై సుప్రీంకోర్టు అప్పట్లో కీలక ఆదేశాలిచ్చింది. అవి సరిగా పాటించటం లేదని ఏడీఆర్ మరోసారి కోర్టును ఆశ్రయించింది. ఎన్నికల్లో పరాజితులై 2, 3 స్థానాల్లో నిలిచిన అభ్యర్థులు కనుక ఆ ఎన్నికను సవాలు చేసిన సందర్భాల్లో తనిఖీ చేయడానికి అనువుగా ఈవీఎంలతోపాటు, వాటిలో పార్టీల గుర్తులను లోడ్ చేయటానికి ఉపయోగించే సింబల్ లోడింగ్ యూనిట్ (ఎస్‌ఎల్‌యూ)లను సైతం 45 రోజులపాటు భద్రపరచాలని సుప్రీంకోర్టు ఈసీని ఆదేశించింది. ఎన్నికల ఫలితంపై న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేయటానికి పరాజిత అభ్యర్థులకుండే 45 రోజుల వ్యవధిని దృష్టిలో పెట్టుకుని ధర్మాసనం ఇలా ఆదేశించింది. అసెంబ్లీ నియో జకవర్గ పరిధిలోని 5 శాతం ఈవీఎంలు, ఎస్‌ఎల్‌యూలను ఇంజనీర్ల, ఉత్పత్తిదారుల సమక్షంలో తనిఖీకి అనుమతించవచ్చని సూచించింది. వీవీ ప్యాట్ స్లిప్‌లను లెక్కించే యంత్రాలు సమకూర్చు కునే ఆలోచన చేయాలని కూడా ఆ సందర్భంగా కోరింది. ఈ ఆదేశాల ఆంతర్యమేమిటో సుస్పష్టం. ఎన్నికలు న్యాయబద్ధంగా జరగడమే కాదు... అలా జరిగినట్టు కనబడాలంటే అంతా పారదర్శకంగా ఉండాలన్నది ధర్మాసనం ఉద్దేశం. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల అనంతరం ఈవీఎంలూ, వీవీప్యాట్‌లూ, ఎస్‌ఎల్‌యూల పరిశీలన విషయంలో ఈసీ కొన్ని నియమ నిబంధనలు విడుదల చేసింది. న్యాయస్థానం ఆదేశాలకూ, ఆ నియమ నిబంధనలకూ ఎక్కడా పొంతన లేదు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోనూ 5 శాతం ఈవీఎంలు తనిఖీ చేయాలని ధర్మాసనం ఇచ్చిన ఆదేశానికి ఈసీ వేరే రకమైన భాష్యం చెప్పింది. వినియోగించిన ఈవీఎంలలో ఏ పార్టీకి ఎన్ని వోట్లు లభించాయో చూసి, వీవీ ప్యాట్ స్లిప్‌లు దానికి అనుగుణమైన సంఖ్యలో ఉన్నాయా లేదా అన్నది తేలిస్తే వేరే రకంగా ఉండేది. కానీ ఈసీ చేసిందల్లా ఇతరత్రా గుర్తులతో మళ్లీ నమూనా పోలింగ్ నిర్వహించి ఈవీఎంల డేటాకూ, వీవీప్యాట్ స్లిప్‌ల సంఖ్యకూ మధ్య తేడా లేదని నిరూపిస్తే చాలని భావించింది. అంతేకాదు... ఆ నమూనా పోలింగ్ కోసం ఈవీఎంలలోని డేటాను ఖాళీ చేసింది! ఈవీఎంలు సరిచూడాలని అభ్య ర్థులు కోరటం అంటే తమ సమక్షంలో ఈవీఎంలలో ఉన్న సాఫ్ట్‌వేర్‌నూ, హార్డ్‌వేర్‌నూ ఇంజనీర్లు పరిశీలించాలని... వీవీ ప్యాట్ స్లిప్‌ల సంఖ్య ఈవీఎంల డేటాతో సరిపోయిందో లేదో చూడాలని అడగటం. ఈసీ అనుసరించిన ప్రక్రియకూ, అభ్యర్థులు కోరుకునేదానికీ పొంతన ఎక్కడైనా ఉందా? ఈ మాత్రానికే అభ్యర్థులనుంచి ఈవీఎంకు రూ. 40,000 చొప్పున వసూలు చేయటం సిగ్గనిపించ లేదా? చిత్రమేమంటే... ఒక్కో ఈవీఎం తయారీకి ఖర్చయ్యేది కేవలం రూ. 30,000! గత లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, ఒడిశాల నుంచి 11 మంది అభ్యర్థులు ఈవీఎంలూ, వీవీప్యాట్ స్లిప్‌ల పరిశీలన కావాలన్నారని, అంతా పూర్తయ్యాక ఎక్కడా తేడా కనబడలేదని ఈసీ తేల్చింది. దేశవ్యాప్తంగా చూస్తే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఇటువంటి అభ్యర్థనలే 83 వరకూ రాగా, అంతా సవ్యంగానే ఉన్నదని నిర్ధారణ అయిందని వివరించింది. ఆంధ్రప్రదేశ్‌లో 45 రోజులలోపు ఈవీఎంల డేటా తొలగించరాదన్న నిబంధనను సైతం ఈసీ ఉల్లంఘించింది. ఒకపక్క ఈవీఎంల పనితీరుపై ఆరోపణలు వెల్లువెత్తుతుండగా ఇలా చేయటం అనుమానాలను మరింత పెంచుతుందన్న ఇంగితజ్ఞానం దానికి లేకపోయింది. మేమిచ్చిన ఆదేశాలేమిటో, మీరు అనుసరించిన ప్రక్రియేమిటో వివరిస్తూ వచ్చే నెల 3లోగా అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఈసీని ఆదేశించటం హర్షించదగ్గది. అసలు 45 రోజుల్లోపే డేటాను ఎందుకు తొలగించాల్సివచ్చిందో కూడా ఈసీనుంచి సంజాయిషీ కోరాలి. ఇక పోలింగ్ శాతంపై ఈసీ విడుదల చేసిన ప్రకటనలు మరింత చిత్రంగా ఉన్నాయి. ఏడు దశల్లో జరిగిన పోలింగ్‌లో 3.2 శాతం నుంచి 6.32 శాతం వరకూ వోట్లు పెరిగినట్టు ఈసీ తేల్చింది. ఈ పెరిగిన వోట్ల శాతం ఆంధ్రప్రదేశ్‌లో 12.54 శాతం, ఒడిశాలో 12.48 శాతం ఉంది. పోలింగ్ ముగిసిన రాత్రి ఏపీలో 68 శాతం వోట్లు పోలయ్యాయని ప్రకటించగా, తుది ప్రకటనలో అది కాస్తా 81 శాతానికి ఎగబాకింది. ఈవీఎంల చార్జింగ్ పెరగటం మరో కథ! ఈ మార్పుల వెనకున్న మంత్రమేమిటో చెప్తే అందరూ విని తరిస్తారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ ఎంతో నిష్ఠగా నిర్వహించాల్సిన క్రతువు. ఒక రాజ్యాంగ సంస్థ అయివుండి, నిష్పక్షపాతంగా, నిక్కచ్చిగా వ్యవహరించాల్సిన ఈసీ అందుకు భిన్నమైన పోకడలను ప్రదర్శించటం దానికి ఎంతమాత్రమూ గౌరవప్రదం కాదు. ఈసీ తీరు గమనించాక చాలామంది మళ్లీ బ్యాలెట్ పత్రాలకు మళ్లాలని డిమాండ్ చేస్తున్నారు. ఈసీ బాణీ మారకపోతే చివరకు బ్యాలెట్ పత్రం విధానం కోసం జనం ఎలుగెత్తే రోజులు రావటం ఖాయం.

# ఉక్రెయిన్ పోరు ముగిసేనా?



అమెరికా అధినేత డోనాల్డ్ ట్రంప్ బుధవారం నాడు రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్‌తో గంటన్నరపాటు ఫోన్లో చర్చలు జరిపారు. ఉక్రెయిన్ పోరును ముగించేందుకు సంప్రదింపులు ప్రారంభించాలని ఇద్దరూ అంగీకరించారు. నేతలిద్దరూ సౌదీ అరేబియాలో భేటీ అయ్యే ముందు ఇరు దేశాల ప్రతినిధి వర్గాలు చర్చలు జరుపుతాయి. ఇవీ బుధ, గురువారాల నాటి వార్తల సారాంశం. మరోవైపున అంతకుముందు రోజు ఉక్రెయిన్ నేత జెలెన్స్కీ ఏమన్నాడు! 'ఉక్రెయిన్ లేకుండా ఉక్రెయిన్ గురించి చర్చలు కుదరవు, తమ భూభాగాలను తిరిగిస్తే దానికి బదులుగా మేము ఆక్ర మించుకున్న కురుస్క్ ప్రాంతాన్ని రష్యాకు అప్పగిస్తాం' అన్నాడు. ససేమిరా అది కుదిరేది కాదని రష్యా స్పష్టం చేసింది. ఏ సంప్రదింపుల్లోనైనా ఐరోపా, ఉక్రెయిన్‌కు భాగస్వామ్యం ఉండాల్సిందే, ఉక్రెయిన్ భద్రతకు గట్టి హామీ కావాలంటూ బ్రిటన్, ఫ్రాన్సు, జర్మనీతో సహా ఏడు నాటో కూటమి దేశాలు ఒక సంయుక్త ప్రకటనలో స్పష్టం చేశాయి. ఇదీ తాజా పరిస్థితి. 'నేను అధికారానికి వచ్చిన ఇరవై నాలుగు గంటల్లోనే ఉక్రెయిన్ పోరును ముగిస్తా' అని ట్రంప్ చెప్పిన సంగతి తెలిసిందే. అయితే అది అంత తేలిక కాదని, ఒక వేళ ముగియాలన్నా కొన్ని నెలలు పడుతుందని అతగాడి యంత్రాంగం చెప్పిన తర్వాతతీరు మారింది. తమ ఆయుధాలు అమ్ముకోవటానికి, లాభాలను కొనసాగించటానికి ఉక్రెయిన్ పోరు కొనసాగాలని అమెరికా ఆయుధ పరిశ్రమ ఒత్తిడి తెస్తున్నది. నిజానికి ఉక్రెయిన్ పోరుతో నిమిత్తం లేకుండానే నాటో కూటమి దేశాలు జీడీపీలో రెండుశాతం మొత్తాలను ఖర్చు చేయాలని ఎప్పటి నుంచో అమెరికా ఒత్తిడి తెస్తున్నది, ఐరోపా రక్షణకు తామెందుకు మూల్యం చెల్లించాలని తొలిసారి అధికారానికి వచ్చినపుడే ట్రంప్ ప్రశ్నించాడు. ఇప్పుడు కనీసం ఐదుశాతం ఉండాలని చెబుతున్నాడు.అమెరికా 3.4శాతం, బ్రిటన్2.3, రష్యాకు దగ్గరగా ఉన్న పోలాండ్, బాల్టిక్ దేశాలు నాలుగు శాతానికి అటూఇటూగా ఖర్చు చేస్తున్నాయి. ఇదంతా రష్యాను బూచిగా చూపుతున్న ఫలితమే. ప్రతిదాన్నీ డాలర్లలో కొలుచుకునే ట్రంప్‌కు ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరిస్తే అమెరికన్లకు నష్టమే తప్ప లాభముండదు. అందువలన పుతిన్‌తో చర్చలు జరిపినా నిజంగా పరిష్కా రానికి ట్రంప్ ముందుకు వెళతాడా అన్నది సందేహమే. ఇజ్రా యిల్-హమాస్ మధ్య కుదిరిన ఒప్పందానికి విఘాతం కలిగించే విధంగా గాజా ప్రాంతం నుంచి పాలస్తీనియన్లు ఈజిప్టు, జోర్డాన్ వెళ్లి ఆ ప్రాంతాన్ని తమకు అప్పగించాలని ట్రంప్ కోరటం చూస్తున్నదే.ఒక వైపు 2014కు ముందున్న స్థితి గురించి ఉక్రెయిన్ పట్టుబడితే అది వాస్తవికతకు దూరం అని, కొన్ని ప్రాంతాలను వదులుకోక తప్పదనే సందేశాన్ని అమెరికా ఇస్తున్నది. మరోవైపు విలువైన ఖనిజ సంపదలున్న ప్రాంతాలను తమకు అప్పగిస్తే ఉక్రెయిన్‌కు సాయం చేస్తామని కూడా అది బేరం పెట్టింది. దీనికి ఐరోపాలోని ధనిక దేశాలు అంగీకరిస్తాయా? అంటే లేదని వేరే చెప్పనవసరం లేదు. చర్చలు జరపాలన్న ట్రంప్ ప్రతిపాదనను రష్యా వ్యతిరేకించదు. చర్చలు, పరిష్కారం తన అజెండా ప్రకారం జరగాలని అది కోరుకుంటున్నది. నాటోను తమ దిశగా విస్తరించకూడదు, ఉక్రెయిన్‌కు చోటు కల్పించకూడదన్న హామీ కావాలని అది తొలినుంచీ డిమాండ్ చేస్తున్నది. దానికి తిరస్కరించిన కారణంగానే గతంలో తన భాగంగా ఉన్న క్రిమియా ప్రాంతాన్ని 2014లో ఉక్రెయిన్ నుంచి విలీనం చేసుకున్నది. తూర్పు, దక్షిణ ప్రాంతాల్లో తలెత్తిన వేర్పాటువాదానికి మద్దతు ఇచ్చి ఇప్పటి వరకు దాదాపు ఇరవై శాతం ప్రాంతాన్ని తమ అదుపులోకి తెచ్చుకుంది. దానితో పోలిస్తే జెలెన్స్కీ చెబుతున్న కురుస్కు ప్రాంతాన్ని అసలు పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరమే లేదు. దాన్నుంచి అది వెనక్కు తగ్గటం తప్ప తురుపుముక్కగా వాడే పరిస్థితిలో లేదు.ట్రంప్, అతని అధికారగణం ఆలోచన ప్రకారం నాటోలో ఉక్రెయిన్ చేరకూడదు. నిజంగా అదే జరితే జెలెన్స్కీ రాజకీయంగా ఆత్మహత్యకు పాల్పడినట్లే. చర్చలు జరిగి ఒప్పందం అంటూ కుదిరితే, అది కేవలం సైనిక చర్య నిలుపుదలకే పరిమితమైతే ఐరోపా దేశాల పరువూ పోవటం ఖాయం. ఈ మాత్రం దానికి మూడేండ్లు ఎందుకు ప్రతిఘటించినట్లు అని జనం కూడా ప్రశ్నిస్తారు. ఇంతకాలం జెలెన్స్కీ సేనలు రష్యన్లను ఎదుర్కొంటున్నాయంటే అవి ఇచ్చిన ఆయుధాలు, మద్దతే కారణం. ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కార సమస్యలో అమెరికా-ఐరోపా దేశాల మధ్య మిత్ర వైరుధ్యం ఉన్నట్లు ఏడు దేశాల ప్రకటన సూచిస్తున్నది. పుతిన్‌తో చర్చల తరువాత జెలెన్స్కీ కూడా ట్రంప్‌తో మాట్లాడినప్పటికీ వివరంగా చర్చ జరిగినట్టు మాత్రమే చెప్పాడు తప్ప ఉత్సాహం కనపడలేదు. ఉక్రెయిన్ సంక్షోభం పరిష్కారం కావాలని అందరూ కోరుకుంటున్నారు.శాంతి చేకూరాలని కోరుకోవటమే కాదు, దానికి చిత్తశుద్ధితో చేతులు కలపటం కూడా ముఖ్యమే.

# గిరిజన జాతరకు తరగని ఆదరణ



దేశమాతృ గౌరవాన్నికాపాడే సమున్నత ఆశయ సాధనకోసం జీవితాలను త్యాగం చేసిన సమ్మక్క, సారలమ్మలను దైవాంశ సంభూతులుగా ఎంచి, ఉత్తర తెలంగాణ జానపదులు తమ ఆరాధ్యదైవాలుగా కొలవడం సదాచారంగా మారింది. దాదాపు 900 సంవత్సరాల చారిత్రక నేపథ్యం కలిగిన వన దేవతల జాతర పూర్తిగా గిరిజన సాంప్రదాయంలోనే సాగుతుంది. అయితే గిరిజనులే కాక, గిరిజనేతరులు సైతం గద్దెలెక్కిన దేవతలను కొలవడం వంశపారంపర్య ఆచరణగా కొనసాగుతున్నది. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సమ్మక్క- సారలమ్మ మేడారం జాతర ప్రతి రెండేళ్లకోసారి వైభవంగా జరుగుతుంది. అయితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మల సంబంధిత జాతర వేడుకలు వరుసగా ఒక ఏడు పెద్ద, మరో ఏడు చిన్న జాతరల కార్యక్రమాలు ప్రతి ఏటా జరుగుతాయి. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క సారలమ్మ చిన్న జాతరలో అధిక సంఖ్యాకులయిన సాంప్రదాయ భక్తులు పాల్గొనడం వంశ పారంపర్య, సనాతన సంప్రదాయ ఆచరణ. లక్షలాది మందిని ఆకర్షించే మేడారంలో గురువులు లేదా స్వామీజీల లాంటి వారు, మహిమాన్వితులుగా భావించబడే వారు ఎవరూ ఉండరు. సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద కేవలం ఒకనాడు నిరక్షరాస్యులుగా, నేడు ప్రాపంచిక విషయాలపై అవగాహన ఉన్నట్లు కనిపించే గిరిజన పూజారులు మాత్రమే ఉంటారు. పరాధీనులు కావడానికి అంగీకరించక, తల ఒగ్గక, లక్ష్యం కోసం ఆత్మార్పణం గావించిన సమ్మక్క, సారలమ్మలను దైవాలకు ప్రతిరూపాలుగా భావించే గిరిజనులు, సంప్రదాయ ఆచారాసక్తులు వనదేవతల జాతరకు శతాబ్దాలుగా శ్రమకోర్చి పిల్లాపాపలతో తరలివెళ్ళడం వెనుక కోట్లాదిమంది భక్తుల మొక్కవోని విశ్వాసం ఉంది. మొదటిసారి మేడారంలో సమ్మక్క, సారలమ్మను దర్శించుకునేవారు తప్పనిసరిగా మరుసటి జాతరకు వస్తారని, దీనికి కారణం ఒకసారి దర్శనం చేసుకున్న వారికి కోరిన కోర్కెలు తీరడం, అటుంచి మానసిక ప్రశాంతత, తమలో ఏదో తెలియని కొత్త చైతన్యం రావడమేనని అనుభవజ్ఞులైన భక్తుల భావన. మేడారం జాతర గిరిజన సాంప్రదా యాలకు ప్రతీక. సంస్కృతి ప్రియు లకు నిజమైన పండుగ. సామూ హిక భాగస్వామ్యానికి వేదిక. పూన కాలతో ఊగిపోయే శివసత్తులు, సంప్రదాయ వంశపారంపర్య ఆచరణలో భాగంగా జాతరకు ముందునుండే ఏర్పాట్లలో నిమగ్నమై ఉండడం, ముందుగానే ఎన్ని అసౌకర్యాలున్నా గుడారాలు వేసుకొని వేచి ఉండడం, నిలువెత్తు బంగారం (బెల్లం) తో రావడం, జంపన్న వాగులో స్నానాలు, వాయిద్యాల విన్యాసాలు, నిరంతర జంతుబలులు, అమ్మవార్లకు మొక్కులు కలగలిపి మేడారం జాతర గిరిజన సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దమై నిలుస్తున్నది. దేశవిదేశీ సందర్శకులను, భక్తులను, యాత్రికులను, చారిత్రక పరిశోధకులను, ఫోటో గ్రాఫర్లను, జర్నలిస్టులను ఈ జాతర ఎంతగానో ఆకర్షిస్తున్నది. రుజువుకు అందనంత ప్రాచీనకాలం నుండి మేడారం జాతరకు ఎడ్లబండ్లపై రాకపోకలు ప్రధానంగా జరిగేవి. ఎడ్ల బండ్ల ద్వారా జంపన్న వాగులో నుండి మేడారం చేరుకోవాలనేది స్థానిక గిరిజనుల సాంప్రదాయ ఆచరణ. అయితే, 1996 నుండి జంపన్న వాగుపై భక్తుల స్నానాలకు అనువుగా స్నాన ఘట్టాలు వాగు పొడవునా నిర్మించడంతో జంపన్న వాగు దాటడానికి అనువుగా లేకపోవడం కారణంగా ఎడ్లబండ్ల సంఖ్య 90% తగ్గింది. అయినా కొందరు పాత పద్ధతిలోనే, ప్రస్తుతం వందల సంఖ్యలో మాత్రమే ఎడ్ల బండ్లపై జాతరకు వస్తున్నారు. మొట్ట మొదటి సారిగా 1998లో నాటి అవిభక్త రాష్ట్ర ప్రభుత్వం మేడారంతో పాటు పరిసర గ్రామాలలో కూడా అంతర్గత బిటి, సిసి రోడ్ల నిర్మాణాలను చేపట్టడంతో దుమ్ములేసే అవకాశం గణనీయంగా తగ్గింది. ఇటీవలి కాలం లో కోట్లాది రూపాయల నిధులతో సౌకర్యాల మెరుగుదలకు ప్రభుత్వ కృషి జరిగిన క్రమంలో, రెండేళ్ల కోసారి జరిగే జాతర సమయంలో వచ్చే భక్తులు మేడారానికి రవాణా మార్గాలు కూడా మెరుగవడంతో తాము అనుకున్నపుడు, ఎప్పుడంటే అప్పుడు వెళ్లి సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనాలు చేసుకుంటున్నారు. గోదావరిపై వంతెనల నిర్మాణంతో పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు. విస్తృతమైన సోషల్ మీడియా ద్వారా మేడారం జాతర ప్రపంచ వ్యాపితం అయింది. గిరిజన జాతరగా మేడారం సమ్మక్క సారలమ్మ మినీ జాతరను ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు నిర్వహించేందుకు కోసం అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క %-% సారలమ్మ జాతర ఘనంగా జరగనుంది. జాతరలో భాగంగా నాలుగు రోజులపాటు వివిధ కార్యక్రమాలను అర్చకులు నిర్వహించనున్నారు. నాలుగు రోజులలో ఏరోజు ప్రత్యేకత ఆ రోజుకు ఉంది. ఉత్తర తెలంగాణ నుండి అధిక సంఖ్యాకులైన భక్తులు ఈ జాతరకు సనాతన సంప్రదాయ వారసత్వ ఆచారంలో భాగంగా క్రమం తప్పకుండా వెళ్లడం పరిపాటి. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండే విధంగా ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నారు. ఈసారి ఫిబ్రవరి 12, 13, 14, 15వ తేదీలలో సమ్మక్క సారక్క మినీ మేడారం జాతర నిర్వహించేందుకు ఆదివాసీ పూజారులు వారం రోజుల ముందే ఆదివాసీల ఆచారాల ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ కుంభమేళ మేడారం మహా జాతర రెండేళ్లకోసారి జరుగుతుంది. అయితే మహా జాతర జరిగిన మరుసటి యేట ఆదివాసీలు పండుగ నిర్వహించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతుంది. ఆదివాసీల పండుగ మినీ జాతరగా ప్రాశస్త్యంలోకి వచ్చింది. బుధవారం రోజున మేడారంతో పాటు అనుబంధ గ్రామాలు, ఆలయాలతో ఊరుకట్టు నిర్వహించి, ఆలయాలను శుద్ధి చేసి సంప్రదాయబద్ధంగా పూజలు చేయడం ఆనవాయితీ. ఫిబ్రవరి 12న మండ మెలిగే పండుగ, 13వ తేదీన సారలమ్మ అమ్మవారి గద్దె, 14వ తేదీన సమ్మక్క గద్దె శుద్ధి చేసి సమ్మక్క -సారలమ్మలకు భక్తులు మొక్కులు సమర్పించుకునేందుకు అనుమతిస్తామని చెప్పారు. మినీ మేడారం జాతరలో అమ్మవార్లను గద్దెలపైకి తీసుకురారు. కానీ, గద్దెల వద్ద పూజారులు ప్రత్యేక పూజలు చేస్తారు. దీంతో మహా జాతర సమాప్తమవుతుంది.